



# విజయభాను

విశాఖపట్నం, గురువారం 18-05-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 206 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ప్రజలు నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞుడను

- విజయవాడలో ఘనంగా శ్రీ మహాలక్ష్మీ యజ్ఞం
- మహా పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం జగన్
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు





విజయవాడ (విజయభాను న్యూస్) : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అష్టోత్తర శత కుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ మహాలక్ష్మీ యజ్ఞం ముగింపునకు చేరుకుంది. బుధవారం జరిగిన అఖండ పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనగా.. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీమహాలక్ష్మి అమ్మవారికి సీఎం జగన్ పట్టువస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య, అష్ట ఐశ్వర్యాలతో వర్థిల్లాలని దేవదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అష్టోత్తర శత కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తోంది. మొదటి రోజు సీఎం వైఎస్ జగన్ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సంకల్పం తీసుకొని ఈ మహాయజ్ఞాన్ని ప్రారంభించారు. బుధవారం పండితులు నిర్ణయించిన సుముహూర్తాన తిరిగి సీఎం జగన్ పాంచరత్న, వైదిక స్మర్త, వైఖానస, శైవాగమ యాగశాలల్లో అఖండ పూర్ణాహుతిలో పాల్గొన్నారు. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర స్వామి, శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి, అవధూత

తరువాయి 2లో..

## రేపటి నుంచే ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో రేపటి నుంచి ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ప్రారంభం అవుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. బదిలీలు పూర్తి అయిన తర్వాతే పదోన్నతుల ప్రక్రియ చేపడతామని చెప్పారు. ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. పదోన్నతులు, బదిలీల గురించి భేటీలో చర్చించినట్లు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా బదిలీలు చేపట్టనున్నట్లు మంత్రి బొత్స వెల్లడించారు. 675 ఎంఈఓ-2 పోస్టులకు సంబంధించి రేపు జీఓ జారీ చేయనున్నట్లు చెప్పారు. 350 మంది గ్రేడ్ -2 ప్రధానోపాధ్యాయులు, 9,269 మంది ఎస్జీటీలకు పదోన్నతులు కల్పిస్తామన్నారు. 1,746 మంది పీజీ ఉపాధ్యాయుల పునర్విభజన ప్రక్రియను రేపటినుంచే ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి బొత్స తెలిపారు. కోర్టులకు వెళ్లి ప్రక్రియను అడ్డుకోవద్దని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నట్టు చెప్పారు.

## శ్రీవారి ఆర్జిత సేవలు.. దర్శన టికెట్ల షెడ్యూల్ విడుదల

తిరుమల : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల బుకింగ్ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) షెడ్యూల్ విడుదల చేసింది. ప్రతినెలా 18 నుంచి 20వ తేదీ వరకు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవల లక్కీ డిప్ కోసం భక్తులు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించింది. డిప్‌లో టికెట్లు పొందిన వారు 20 నుంచి 22లోపు చెల్లింపులు చేసి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుందని తితిదే ఓ ప్రకటనలో తెలిపింది.

కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకార సేవలతో పాటు వర్చువల్ సేవా టికెట్లను ఈ నెల 21వ తేదీన విడుదల చేయనున్నట్లు పేర్కొంది. 23న శ్రీవాణి, అంగ ప్రదక్షిణం, వృద్ధులు, దివ్యాంగుల దర్శన టికెట్లు జారీ చేస్తామని తెలిపింది. 24న రూ.300 దర్శన టికెట్లు, 25న తిరుపతిలో గదుల కేటాయింపు, 26న తిరుమలలో గదుల కేటాయింపు స్లాట్లు విడుదల చేయనున్నట్లు పేర్కొంది. సేవా టికెట్లు, దర్శన టికెట్ల జారీ తేదీ

తరువాయి 2లో..

## కర్ణాటక కొత్త సీఎంగా సిద్ధరామయ్య..

### రెండేళ్ల తర్వాత డీకేకు ఛాన్స్ !



న్యూఢిల్లీ: కర్ణాటక సీఎం విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభనపై కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ను హై కమాండ్ నిర్ణయించినట్లు కొన్ని వర్గాల ద్వారా వెల్లడైంది. సీఎం పోస్టు కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీపడుతున్న విషయం తెలిసిందే. తాజాగా

## వాతావరణ ప్రభావం విశాఖపై అధికం

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



వార్త 2లో..

## జగన్‌తో 'పాపం పసివాడు' సినిమా తీయాలి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



అమరావతి, (విజయభాను న్యూస్) : అక్రమ సంపాదన, హింసతో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రెచ్చిపోతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. 'వర్గయుద్ధం' అనే పదాన్ని ఉచ్ఛరించే హక్కు కూడా ఆయనకు లేదన్నారు. ఈ మేరకు 'పాపం పసివాడు' సినిమా పోస్టర్‌తో ట్విటర్ వేదికగా పవన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

"జగన్.. మీరేమీ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి కాదు. 'వర్గయుద్ధం' అనే పదాన్ని ఉచ్ఛరించే హక్కు






## జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24 లను బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లోని ఆవిష్కరించారు. సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరణలో డి ఎల్ డి ఓ పూర్ణిమాదేవి , సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలన్నీ ఈ క్యాలెండర్ లో పొందుపరచడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ఏ నెలలో సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అందజేయవలెనో షెడ్యూల్ వివరిస్తూ క్యాలెండర్లో ఉన్నాయన్నారు. అధికారులు వారి శాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల సూచనల మేరకు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం రూపొందించిన 2023-24 ఆర్థిక సంవత్సర సంక్షేమ క్యాలెండర్ ను మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు,అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పంపిణీ

తరువాయి 2లో..

## దరియాల తిప్ప జట్టి భూమి దేవస్థానందికాదు...

### కుటుంబ సభ్యులు పరిపాలనాధికారి కి విన్నతి



యానాం : దరియాల తిప్ప జట్టి భూమి ఏ దేవస్తానానికి ఇవ్వలేదని కసిరేడ్డి కుటుంబ సభ్యులు బుధవారం పరిపాలనాధికారి కి వినతిపత్రం సమర్పించారు అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దరియాల జట్టి భూమి కసిరేడ్డి బ్రమ్మానందం (లేటు) కుమారుడు కసిరేడ్డి బాపన్న (లేటు)బార్య కసిరేడ్డి శేషారత్నం అనే నేను నా కుటుంబం సభ్యులు అరుగురు ము కలిసి పరిపాలనాధికారి కి వినతిపత్రం అందజేసాము అన్నారు కొంతమంది ఇటివల అ భూమి ని దేవస్థానం కి ఇచ్చినట్లు తప్పడు పిర్యాదు లు ఇస్తూనారని ఆ భూమి కేవలం మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) కి అమ్మడం జరిగిందని అన్నారు ఈ విషయాన్ని అదికారులకు తెలియజేసాము అన్నారు

## గణితం భవిష్యత్తుకు దిక్సూచి



కాకినాడ, : ప్రతి విద్యార్థికి ౕగణితం భవిష్యత్ దిక్సూచి అని రచయిత పి రవిశంకర్ అన్నారు. స్థానిక జగన్నాధపురం ఎమ్ఎస్ఎన్ చారిటిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో వివివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం రెండవ రోజు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గణితం, చిత్రలేఖనములలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ప్రముఖ గణిత అవధాని, పాఠ్యపుస్తక రచయిత పి రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి గణితం భవిష్యత్ దిక్సూచి అని అన్నారు. గణితం మీద దృష్టి పెట్టాలన్నారు. సరదా సరదాగా గణితంలో అనేక పజిల్స్,టిప్స్ నేర్పించారు.

డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఎమ్ చిన్న బాబు పిల్లలకు బొమ్మలు వేయడంలోని మెళుకువలు తెలుపుతూ బొమ్మలు వేయించడం, కర్టైన్స్లో బొమ్మలువేయడం నేర్పించారు. వేసవి వినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలకు సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు సహకరిస్తాయన్నారు.

### రవాణా వాహనాలపై ట్యాక్స్ పెంచడాన్ని ఉపసంహరించుకోవాలి

కాకినాడ, మే 17: రవాణా వాహనాలపై క్వార్టర్లీ ట్యాక్స్ భారీగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు ట్రాన్స్పోర్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, ట్రాన్స్ పోర్ట్ కన్వీనర్ కె సత్తిబాబు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ రంగం కోవిడ్ సమయంలో అనేక ఇబ్బందులు పడి ఇప్పుడిప్పుడే కోలుకుంటుందన్నారు. ఇప్పటికే ఫైనాన్సు చెల్లించలేక, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి, స్పేర్ పార్ట్ల ధరలు పెరిగి, రోడ్లు సక్రమంగా లేక ట్రాన్స్ పోర్ట్ రంగం చాలా ఇబ్బందులు పడుతుందన్నారు.

ప్రక్క రాష్ట్రాల్లో వందల రూపాయలు గా ఉన్న గ్రీన్ ట్యాక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది రూపాయలు వసూలు చేయడం చాలా దారుణమన్నారు. రవాణా వాహనాలపై రోడ్ ట్యాక్స్ 25 నుండి 30 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు ట్రాన్స్ పోర్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వీరబాబు, సత్తిబాబులు కోరారు.

## రెజ్లింగ్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ను వెంటనే అరెస్టు చేయాలి



కాకినాడ, మే 17: దేశ రాజధాని ఢిల్లీలో రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా కాకినాడ నగరంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి అధ్యక్ష వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డి శేష బాబ్జి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, ఎస్ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి రాజా, ఆర్పిఐ సీనియర్ నాయకులు ఏ. రామేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే రామకృష్ణ మోహన్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కే సింహాచలం, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కేఎంఆర్ ప్రసాద్లు మాట్లాడుతూ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ అరెస్ట్ చేయాలని మహిళ రెజ్లర్ల చేస్తున్న ఆందోళనకు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. బ్రిజ్ భూషణ్ అరెస్ట్ చేయాలని దేశ రాజధానిలో గత 23 రోజుల నుండి ఆందోళన చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ కనీసం మాట్లాడకపోవడం దారుణం అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మహిళలు, దళితులు, గిరిజనులపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయయన్నారు. రెజ్లర్లలు లైంగిక దాడి జరిగిందని ఆందోళన చేస్తుంటే ఈ సమస్యను పరిష్కరించకుండా ఆందోళన చేస్తున్న వారిపై దాడి చేయడం, ఇబ్బందికి గురి చేయడం దారుణమన్నారు.

నిరసన తెలుపుతున్న రెజ్లర్ల కు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ నిరసన ఆపకపోతే మీకే ప్రమాదం అని భయపెట్టడం ఏంటని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా రెజ్లర్ల చేస్తున్న ఆందోళనకు మద్దతుగా 18వ తేదీన గ్రామ, వార్డు, ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని 20వ తేదీని జిల్లా కేంద్రంగా పెద్ద ఎత్తున మహిళలను, విద్యార్థులను, యువకులను, క్రీడాకారులను కలుపుకుని ఆందోళన చేయాలని పిలుపుని వారు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎం. కృష్ణమూర్తి, వి చందర్రావు, వి రవికుమార్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## “మే” అనే ఆడ జిరాఫీ మృతి



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ, ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో దాదాపు 10 సంవత్సరాల వయస్సు గల మే అనే ఆడ జిరాఫీ మృతి చెందినట్లు బుధవారం జూ క్యూరేటర్ డా. నందిని సలారియా పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఆమె అందించిన వివరాలు మేరకు ఈ జిరాఫీని 2013 వ సంవత్సరంలో సుమారు 4 సంవత్సరాల వయసులో మలేషియా లో ఉన్న నెగెరా జూ నుంచి విశాఖలో ఉన్న ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాలకు తీసుకువచ్చామని, వెటర్నరీ అసిస్టెంట్ సర్జెన్ ఇచ్చిన పోస్టుమార్టం నివేదిక ప్రకారం క్రానిక్ మెట్రిటిస్ & న్యుమోనియా కారణంగా జిరాఫీ మృతి చెందినట్లు తెలిపారు. జిరాఫీకి చికిత్స అందించడానికి అన్నిరకాల ప్రయత్నాలు చేశామని, కానీ గత కొన్ని వారాలుగా జిరాఫీ ఆరోగ్యం క్షీణిస్తున్న కారణంగా మృతిచెందినట్లు సలారియా వెల్లడించారు. సాధారణంగా జిరాఫీ జీవితకాలం 20 - 25 సంవత్సరాలు ఉంటుందని, కానీ మే అనే జిరాఫీ అనారోగ్యం కారణంగా 10 సంవత్సరాలకు మృతిచెందడం బాధాకరమని తెలిపారు.

## 4వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, మే-17:- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ కు సంబంధించిన దిగువ తెలుపబడిన దుకాణాలకు, కళ్యాణమండపాలకు, క్యాంటీన్ కు తేదీ.23-05-2023న ఉదయం 11.00గంటలకు 4వ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుపబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 31వ వార్డులో టిఎస్ఆర్ వాణిజ్య సముదాయం (మొదటి అంతస్తు)లో 4(యన్.బి), 5, 6, 7, 10, 11, 14, 12(ఎస్.టి), 16(డబ్ల్యు.ఎం.), 17(జనరల్), 18(ఎస్.సి) కింద అంతస్తులో 31, 47(జనరల్), వార్డు నెంబర్-35లో స్ప్రింగ్ రోడ్డు వద్ద ఉన్న డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం కింద అంతస్తులో 9 , 10 , 11, 12 (జనరల్), 15 (ఎస్.సి.), మొదటి అంతస్తులో 1( ఎస్.సి), 2(ఎస్.సి), 3 నుండి 7వరకు, 9 నుండి 14, 15(జనరల్), పూర్ణ మార్కెట్ మెయిన్ రోడ్ లో ఉన్న బుబాస్ ఫర్నిచర్ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్-2 (గ్రౌండ్ ఫ్లోర్), మొదటి అంతస్తు దుకాణం నెంబర్లు 5, 6(మూడు షాపులు కలిపి ఒకే షాపుగా) వేలం వేయబడును. వార్డు నెంబర్-31లో జగదాంబ వాణిజ్య సముదాయం నందు 1, 2, 3, 4, 5, 14, 13(ఎస్.టి), వార్డు నెంబర్-35లో ఓల్డ్ బస్టాండ్ పేజ్-2 దుకాణం నెంబర్లు 1 నుండి 6, 8, 10, 11,13, 14, 15(జనరల్), 7(ఎస్.సి), 9(ఎస్.టి), 12(ఎస్.సి), వార్డు నెంబర్-39లో లక్ష్మీ టాకీస్ దగ్గర పద్మ నగర్ వాణిజ్య సముదాయములో 1, 3, 6, 7, 11, 12(జనరల్), 8(ఎస్.సి), 31వ వార్డులో జోన్-4 జివిఎంసి ఆఫీసు వద్ద సూర్యాభాగ్ వాణిజ్య సముదాయం నందు 8 (గ్రౌండ్ ఫ్లోర్), మొదటి అంతస్తు దుకాణం 9, వార్డు నెంబర్-37 లోని రెల్లి వీధి వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్ 1, 2, 4, జడ్జీ కోర్ట్ ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్-8(జనరల్), 37వ వార్డులో అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లి వీధి షిప్ మార్కెట్(రోడ్ సైడ్), జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న క్యాంటీన్ కు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వ్యక్తులు సంస్థలు పైన తెలుపబడిన తేదీలలో 4వ జోనల్ కార్యాలయంలో జరుగు వేలంపాటలో పాల్గొన వలసినదిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు. పూర్తి వివరాలు కొరకు 4వ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

### విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ...ఎమ్మెల్యే అశోక్



యానాం ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా గా పుదుచ్చేరి ప్రభుత్వం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి మునిస్వామి లు 336 ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు బుధవారం ఉదయం విద్యా శాఖ అద్వర్యం లో వెరపాటు చెసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్,పరిపాలనాధికారి మునిస్వామి, విద్యాశాఖ ఆధికారి పంపంన ప్రవీణ్ లు పాల్గొన్నారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి ఎన్ డి ఎ ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు అన్నారు ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు, టీచర్స్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

### శ్రీవారి ఆర్జిత సేవలు.. దర్శన టికెట్ల షెడ్యూల్ విడుదల

వస్తే.. వాటిని మరుసటి రోజు విడుదల చేయనున్నట్లు తితిదే అధికారులు వెల్లడించారు. ఇకపై ఇవే తేదీల్లో ప్రతి నెలా శ్రీవారి ఆర్జిత సేవలు.. దర్శన టికెట్లను బుక్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. భక్తులు ఈ విషయాలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని కోరారు.

## కర్ణాటక కొత్త సీఎంగా సిద్ధరామయ్య..

ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. సీఎం ఎన్నిక విషయంలో జాప్యం చేస్తోంది. ఇవాళ కూడా సిద్ధరామయ్య, డీకే శివకుమార్లు ఢిల్లీలోని కాంగ్రెస్ సీనియర్ నేతల్ని కలిశారు.

కొన్ని వర్గాల ప్రకారం.. డీకే శివకుమార్ ఎటువంటి పోస్టును ఆశించడం లేదని తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పదవిని చేపట్టేందుకు డీకే సిద్ధంగా లేరని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. క్యాబినెట్లో ఏ స్థానాన్ని ఆయన ఆశించడం లేదని కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. కొన్ని వర్గాలు మాత్రం డీకే.. డిప్యూటీ సీఎం పదవిని తీసుకునే ఛాన్సు ఉన్నట్లు పేర్కొంటున్నాయి. అయితే సీఎం సిద్ధరామయ్యే అన్న విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. రేపు మధ్యాహ్నం 3.30 నిమిషాలకు కొత్త సీఎంగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయి. డీకే శివతో సోనియా గాంధీ ఫోన్లో మాట్లాడారు. రెండేళ్ల తర్వాత సీఎం బాధ్యతలను డీకే శివకుమార్కు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. పవర్ షేరింగ్ గురించి సోనియా, రాహుల్తో డీకే మాట్లాడినట్లు స్పష్టమవుతోంది. 224 స్థానాలు ఉన్న కర్ణాటక అసెంబ్లీలో.. కాంగ్రెస్ పార్టీ 135 సీట్లు గెలుచుకున్నది. మే 13న వెలుబడిన ఫలితాల్లో బీజేపీ 66, జేడీఎస్ 19 స్థానాలను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

## జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

చేయాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడాది పొడవునా ఏ నెలలో ఏ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందిస్తున్నామన్నది, సంక్షేమ క్యాలెండర్ ద్వారా ముందుగానే ప్రకటించి తదనుగుణంగా ప్రభుత్వం లబ్ది చేకూరుస్తోందన్నారు.

నెలల వారీగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలు. మే 2023 - వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ (మొదటి విడత), వైఎస్సార్ ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీ తోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్స్యకార భరోసా జూన్ 2023 - జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ లా నేస్తం (మొదటి విడత), మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి జులై 2023 - జగనన్న విదేశీ విద్యా దీవెన (మొదటి విడత), వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాలు, జగనన్న తోడు (మొదటి విడత), వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్హెచ్జీ), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీతోఫా (రెండో త్రైమాసికం) ఆగష్టు 2023 - జగనన్న విద్యా దీవెన (రెండో విడత), వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ వాహనమిత్ర సెప్టెంబర్ 2023 - వైఎస్సార్ చేయూత అక్టోబర్ 2023 - వైఎస్సార్ రైతుభరోసా - పీఎం కిసాన్ (రెండవ విడత), జగనన్న వసతి దీవెన

(మొదటి విడత) నవంబర్ 2023 - వైఎస్సార్ సున్నావడ్డీ - పంట రుణాలు, వైఎస్సార్ కళ్యాణమస్తు- షాదీతోఫా (మూడవ త్రైమాసికం), జగనన్న విద్యాదీవెన (మూడవ విడత) డిసెంబర్ 2023 - జగనన్న విదేశీ విద్యాదీవెన (రెండవ విడత), జగనన్న చేదోడు, మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి జనవరి 2024 - వైఎస్సార్ రైతుభరోసా - పీఎం కిసాన్ (మూడవ విడత), వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు (రెండవ విడత), వైఎస్సార్ లా నేస్తం (రెండవ విడత), పెన్షన్ల పెంపు (నెలకు రూ. 3000) ఫిబ్రవరి 2024 - జగనన్న విద్యా దీవెన (నాల్గవ విడత), వైఎస్సార్ కళ్యాణమస్తు -షాదీతోఫా (నాల్గవ త్రైమాసికం), వైఎస్సార్ ఈబీసీ నేస్తం మార్చి 2024 - జగనన్న వసతి దీవెన (రెండవ విడత), ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాలు.

## జగన్తో ‘పాపం పసివాడు’ సినిమా తీయాలి

కూడా మీకు లేదు. ఏదో ఒక రోజు రాయలసీమ మీ నుంచి విముక్తి పొందుతుంది. ఎవరైనా జగన్తో ‘పాపం పసివాడు’ సినిమా తీస్తే బాగుంటుంది. కానీ సినిమా తీయటానికి ఇసుక దిబ్బలు కావాలి. రాష్ట్రంలో నదుల ఒడ్డున ఉన్న ఇసుకనంతా వైకాపా దోచుకుంటోంది. అలానే ఈ సినిమా పోస్టర్లో ఓ చిన్న పిల్లవాడు సూట్కేసు పట్టుకుని నడుచుకుంటూ వెళ్తుంటాడు. దీనిలో చిన్న మార్పు చేయాలి. జగన్ చేతిలో సూట్ కేసు బదులు సూట్ కేసు కంపెనీలు పెట్టాలి. తన అక్రమార్జనను మనీలాండరింగ్, సూట్ కేసుల ద్వారా జగన్ పంపుతున్నారు” అని పవన్ ఎద్దేవా చేశారు.

## నమస్తే స్కీం ద్వారా పారిశుధ్య కార్మికులను ఆర్థికంగా బలోపతం చేయడమే లక్ష్యం

– నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : నగరంలోని పారిశుధ్య కార్మికులను ఆర్థికంగా బలోపతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం 5వ జోన్ తాటిచెట్లపాలెంలోని ఎంఎస్ఎఫ్-5లో నేషనల్ సేఫ్టీ, సఫాయి కర్మాచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో నమస్తే స్కీం ద్వారా పారిశుద్ధ కార్మికులకు జెసిబి లు, సెప్టిక్ ట్యాంకు వాహనాలను నగర మేయర్ చేతుల మీదగా అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను ఆర్థికంగా బలోపతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐదవ జోన్ లో రెండు జెసిబి లు, ఒక సెప్టిక్ ట్యాంకును నమస్తే స్కీం ద్వారా కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సబ్సిడీపై అందించడం జరిగిందని తెలిపారు. జోనల్ పరిధిలో ఒక్కొక్క వాహనానికి ఐదుగురు పారిశుధ్య కార్మికులు గ్రూపుగా ఏర్పడి నిర్వహిస్తారని, ఈ వాహనాల్ని జివిఎంసి ప్రధాన గెడ్డలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ సబ్జెడీని ఏడు సంవత్సరాల పాటు జివిఎంసి చెల్లిస్తుందని పేర్కొన్నారు. దీని ద్వారా దళారులు, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరకుండా నేరుగా పారిశుధ్య కార్మికుడే లబ్ధి పొందవచ్చని తద్వారా వారిని ఆర్థికంగా బలోపత%శీ% చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటించారని, ఆయన పరిపాలన త్వరలోనే ఇక్కడ నుండి కొనసాగుతుందని తద్వారా విశాఖ నగరం మరింత పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే జివిఎంసి పరిధిలో అన్ని జోనల్ కార్యాలయాలకు ఇటువంటి వాహనాలు సమకూర్చడం జరుగుతుందని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ఏఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, విశాఖ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కో-ఆర్డినేటర్ సుదీర్, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైకెపి ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘ ఎన్నికలు



**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, విజయభాను న్యూస్ :** మండలం వై ఎస్ ఆర్ క్రాంతి పదం కార్యాలయం నందు ఏపియం యన్.పార్వతి భాయి ఆధ్వర్యంలో మండల స్థాయి రైతు ఉత్పత్తి దారులు సహకార సంఘం ఏర్పాటు నిమిత్తం సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశం లో 15 మంది బోర్డు అఫ్ డైరెక్టర్ లను ఎన్నుకోవడం జరిగింది వీరిలో 5 గురు ను పాలక వర్గం సభ్యులు గా ఎంపిక చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమం లో భాగంగా రైతు ఉత్పత్తి సంఘాలు (ఎఫ్‌పిఓ) ఉద్దేశం, చేయు కార్యక్రమాలు గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య సభ్యులు 57 ఏఫ్ పిఓ సంఘాలు అధ్యక్షులు సీసీ రాజశేఖర్, రామలక్ష్మి, ఎఫ్ పిఓ సీ సీ జగదీశ్ అక్కౌంటెంట్ పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి శివాలయం ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం



**సబ్బవరం(విజయభాను న్యూస్) :** మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ, పెదనాయుడుపాలెం శివార గణపతి నగర్ లో అతి పురాతన దేవాలయం, గ్రామ ప్రజలు ఆరాధ్యదైవమైన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మాణం జరుగుతున్నది. టెక్కలిపాలెం గ్రామ సర్పంచ్ గోంప నాయనప్ప కుమారుడు గోంప వెంకటరమణ( ఎన్ ఆర్ ఐ) మంగళవారం ఉదయం 50 వేలు రూపాయలు వారి చేతుల మీదుగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయంగా 50 వేలు రూపాయలు విరాళంగా ఇచ్చారు అని అన్నారు . అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆలయ నూతన నిర్మాణానికి 50 వేలు రూపాయలు విరాళంగా ఇచ్చినందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు గోంప వెంకటరమణ (ఎన్ఆర్ఐ) కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కిల్లి వెంకట సత్యనారాయణ సబ్బవరపు నాగేంద్ర కుమార్, టెక్కలిపాలెం మాజీ సర్పంచ్ పంచాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పైల రమణ, పంచాయతీ వార్డు మెంబర్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పక్షపాతి వై.ఎస్. జగన్

## 1814 మంది హజ్ కు వెళ్ళే యాత్రికులకు ఆర్థిక సహాయం



**విజయవాడ, విజయభాను న్యూస్ :** గన్నవరం నుండి హజ్ కు వెళ్ళే యాత్రికులకు రూ.80 వేల రూపాయలు చొప్పున 1814 మంది హాజీలకు నేరుగా వారి ఖాతాల్లో ఆర్థిక సహాయం జను చేసి, మరోసారి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని నిరూపించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి కి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని యాసీన్ హజ్ వెల్ఫేర్ సొసైటీ (విశాఖపట్నం) జనరల్ సెక్రెటరీ ఏ.రహమతుల్లా బేగ్ తెలియజేశారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ నుండి పవిత్ర హజ్ యాత్ర చేయు మైనార్టీలకు సంబంధించి ప్రత్యేకించి గన్నవరం,విజయవాడ ఎంబార్కెషన్ పాయింట్ నుండి బయలుదేరు 1813 మంది యాత్రికులకు విమాన టికెట్టుపై ప్రతి యాత్రికునిపై అదనపు భారం పడుతుందని ఆందోళన చెందుచుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ , మైనారిటీ వ్యవహారాల శాఖా మంత్రులతో సంప్రదింపులు జరిపి, హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కెషన్ పాయింట్ల టికెట్ ధరలతో సమానంగా విజయవాడ ఎంబార్కెషన్ పాయింట్ కు టికెట్ ధర నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోరినట్లు తెలిపారు, అయితే సాంకేతిక కారణాల వలన ఆయా మంత్రిత్వ శాఖలు తమ నిస్సహాయతను ప్రకటించిన విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందిస్తూ, ఆ అదనపు భారం ఎంతైనా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని, ఎట్టి పరిస్థితులలో కూడా యాత్రికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. తానిచ్చిన మాటకు కట్టుబడి, ప్రభుత్వ ఉత్తర్వులు జి. ఓ. ఆర్. టి. నెం.114, మైనార్టీస్ వెల్ఫేర్ (ఓ. పి. %ಡ%బడ్జెట్) డిపార్ట్మెంట్, ఈనెల 15న రూ.14.51 కోట్లు ఆర్థిక సహాయం విడుదల చేసి, మరొక్క సారి తాను ముస్లిం మైనార్టీల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు.

ఈ మొత్తాన్ని, గన్నవరం విజయవాడ ఎంబార్కెషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు బయలుదేరు 1813 మంది యాత్రికులకు సంబంధించి, సెంట్రల్ హజ్ కమిటీ ఆఫ్ ఇండియాకు వారు చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని ఆన్ లైన్ ద్వారా సెంట్రల్ హజ్ కమిటీకి చెల్లించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా అన్నవరంలో జరిగిన లైన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో 2023-24 సంవత్సరము నకు గానూ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. లైన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ గా పసగడుగుల నానాజీ, సెక్రటరీ గా పంచాది.గుర్రాజు,కోశాదికారిగా కాలుబోయిన సత్యనారాయణ ఎన్నికైనారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు డొంకాడ గిరి, పర్వత.జానకి దేవి, మార్నీడి సత్య అర్జునరావు, నరహరశెట్టి సూర్య ప్రకాష్,టి.రమేష్ బాబు, అడపా. సత్యనారాయణ, మచ్చా.నాగేశ్వరరావు, పంచాది.సునీత లు నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,116/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడ కు చెందిన పొట్టా. వెంకటేశ్వరరావు రూ.1,00,116/- విరాళమును దేవస్థానం ఆలయ సూపరింటెండెంట్ పిఆర్వో రమణ కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో బాధ్రపధ మాసం,షష్టి తిధి వినాయకచవితి తరువాత రెండవ రోజున పి.కోట లక్ష్మీ కుమారి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో రమద అభినందిం చారు.ఈ కార్యక్రమంలో అన్నదాన విభాగం సూపరింటెండెంట్ కాపారపు.శివ పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ చింతకాయల



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు చేతులు మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత ముత్యాలు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుంది అని ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లోమండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,పంచాయతీ కార్యదర్శి ,సోమునాయుడు , మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ,సూరాడ ముత్యాలరావు, గ్రామ పూజారి ముత్యాలు, సచివాలయం సిబ్బంది రామ్ కుమార్ ,దిలీప్ కుమార్, కృష్ణ, మరియు గ్రామ వాలంటీర్ లు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి కొసం వైవి సుబ్బారెడ్డిని నగర కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ వురికిటి



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : జివీఎంసీ 29వ వార్డు కార్పొరేటర్ వురికిటి నారాయణరావు తమ వార్డు లో పెండింగ్ లో వున్న అభివృద్ధి పనుల కోసం ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి గారిని కలసి వినతి పత్రం అందజేయగా వారు చూసి పెండింగ్ లో ఉన్న పనులపై అరా తీసి పనులు పూర్తి చేయమని అధికారులను ఆదేశించారు అలాగే నగర జీవీఎంసీ కమిషనర్ గారిని కలిసి వారికి కూడా వినతి పత్రం ఇవ్వమని సూచించారు వెంటనే కార్పొరేటర్ కమిషనర్ ను కలసి వారికి కూడా వినతి పత్రం అందజేయగా కమిషనర్ సానుకూలంగా స్పందించి పెండింగ్ లో వున్న పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు

# అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత



ములగాడ (విజయభాను న్యూస్) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అనీ, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ అంబేద్కరీయులు పి.సిద్ధార్థ అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో బుధ వారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ప్రసంగిస్తూ- అక్షరాన్ని ఆయుధంగా చేసుకున్న అంబేద్కర్ ను బాలలంతా అనుసరించాలని, విజ్ఞానాన్ని ఆర్జించాలని అన్నారు. చిన్నారులకు డాక్టర్ అంబేద్కర్ చరిత్ర పై పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సచివాలయానికి చెందిన మహేష్ వైద్య సిబ్బంది చిన్నారులందరికీ ప్రాథమిక చికిత్స కు చెందిన మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. దీని తర్వాత జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చిన్నారులు కాగితాలతో పువ్వులను, బొకేలను గ్రీటింగ్ కార్డులను తయారు చేసి ప్రదర్శించారు. వీటికి రిసోర్స్ పర్సన్స్ గా వై. అనసూయా దేవి, లావణ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలను జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి సమన్వయం చేశారు. 50 మందికి పైగా చిన్నారులు ఉత్సాహంగా శిబిరంలో పాల్గొన్నారు. 10 ఏళ్ల లోపు చిన్నారులు ఆటపాటలతో అలరించారు.

## శ్రీరాముని ఆలయ పునర్ నిర్మాణంనకు శంకుస్థాపన



ములగాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 62వ వార్డు రెడ్డివీధి కాలనీలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాముని ఆలయ పునర్ నిర్మాణానికి బుదవారం శంకుస్థాపన నిర్వహిం చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ దేవన్ రెడ్డి, కమిటి సభ్యులు నూకరెడ్డి సంతోష్ పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులకు విద్యార్థులు కు ప్రతిభా పురస్కారం



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి పొట్టిశ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ లో ఈ ఏడాది 10 వ తరగతి పరీక్షలలో 500 పైగా మార్కులు తెచ్చుకున్న 7 గురు విద్యార్థులుకు ప్రతిభా పురస్కారం అందజేశారు. వీరికి విశాఖ విఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ధియేటర్ లో విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి చేతులమీదుగా పురస్కారాలు అందజేశారు. వీరిలో అయితి విజయ 565 మార్కులు,ఎరిపిల్లి అనిత 531,మైలపిల్లి త్రిలోచన 529, పైలా అనూష 516,కారి రమేష్ 512, మాది బోయిన అనీల్ 510, అల్లు రామకృష్ణ508 మార్కులు తెచ్చుకున్నారనీ వీరికి ప్రతిభ పురస్కారం లభించి నందుకు సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం అన్నారు.

## వైయస్సార్ భీమా నిరుపేదల పాలిటి గొప్ప వరం
### సర్పంచ్ చింతకాయల ముత్యాలు సుజాత



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామం కోవిరి తాతారావు తండ్రి మసేను ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు.. వైయస్సార్ భీమా మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు 10,000/ పది వేల రూపాయలు స్థానిక గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు చేతులమీదుగా అందజేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు మాట్లాడుతూ వైయస్సార్ బీమా నిరుపేదల పాలిట గొప్ప వరం అని కొనియాడారు..

ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న,పంచాయతీ సెక్రటరీ సోము నాయుడు,మాజీ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సురాడ ముత్యాల రావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### నిర్ణయాత్మక తీర్పు

కర్ణాటక విధాన సభ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించగా బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో 224 నియోజక వర్గాలకుగాను కాంగ్రెస్ 135 చోట్ల జయకేతనం ఎగురవేసింది. బిజెపి అతికష్టం మీద 66 సీట్లు దక్కించుకోగలిగింది. హంగ్ వస్తుందన్న ఊహాగానాలను కన్నడ ఓటర్లు పటాపంచలు చేసి సుస్థిర ప్రభుత్వ ఏర్పాటుకు ఓటేశారు. సంకీర్ణ ప్రభుత్వాల్లో కింగ్ మేకర్ అవుదామనుకున్న జెడిఎస్‌ను 19 సీట్లకు పరిమితం చేశారు. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో 42.88 శాతం ఓట్లు రాగా బిజెపికి 36 శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ గత ఎన్నికల కంటే ఐదు శాతం ఓట్లు, 55 సీట్లు పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఘన విజయానికి బిజెపి అవినీతి, అసమర్ధ పాలనే ప్రధాన కారణం. బెంగళూరు, కళావరి ప్రాంతాలు మినహా తతిమ్మా అన్ని రీజియన్లలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడాన్నిబట్టి బిజెపి పాలనపై ప్రజాగ్రహం ప్రస్ఫుటిస్తుంది. ఎస్‌టి రిజర్వుడ్ స్థానాల్లో ఒక్కటీ బిజెపి గెలవలేదు. ఎస్‌సి కోటా స్థానాల్లో మెజార్టీ కాంగ్రెస్ గెలుపొందింది. నెగ్గిన ముస్లిం అభ్యర్థుల్లో అత్యధికులు కాంగ్రెస్ వారే. బిజెపి నుంచి ఒక్కరూ గెలవలేదు. దీన్నిబట్టి ఆయా వర్గాల ప్రజలు బిజెపిని ఏ విధంగా ఎండగట్టారో తెలుస్తుంది.

కర్ణాటకలో ఏనాడూ బిజెపి స్వంతంగా పూర్తి మెజార్టీతో గద్దెనెక్కలేదు. 2008లో జెడిఎస్‌ను కలుపుకుంది. 2018లో నాటి గవర్నర్‌ను పావుగా చేసుకొని కొన్నాళ్లయినా కుర్చీలో కూర్చుంది. తదుపరి కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఏడాది తిరక్కముందే కాంగ్రెస్, జెడిఎస్‌ల నుంచి 16 మంది ఎంఎల్‌ఎలను సామ దాన భేద దండోపాయాలతో తన వైపు ఆకర్షింపజేసుకొని కాంగ్రెస్-జెడిఎస్ సర్కారును కూల్చేసింది. కాగా ఫిరాయించిన వారిలో ఎనిమిది మంది ఈ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆరుగురే గెలిచారు. ఇద్దరు పోటీ చేయలేదు. ఫిరాయింపుదారులకు కన్నడ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి ప్రజాస్వామ్య విలువలు కాపాడారు. కర్ణాటకలో బిజెపి వచ్చింది మొదలు మతపరమైన ఏదో ఒక వివాదం రేపి మెజార్టీ హిందూ ప్రజల ఓట్లను సమీకరించేందుకు ప్రయత్నించింది. హలాల్, హిజాబ్, అజాన్, టిప్పు సుల్తాన్, ముస్లిం రిజర్వేషన్ల రద్దు, గోవధ నిషేధం, జై హనుమాన్, బజరంగ్‌దళ్ స్వైరవిహారం... కొన్ని మాత్రమే. కోర్టు విచారణలో ఉన్న ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై సాక్షాత్తు సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందంటే బిజెపి ఎంతగా బరితెగించిందో అర్థమవుతుంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఉమ్మడి పౌరస్మృతి వంటి వివాదాస్పద హామీలిచ్చింది. పాలనా వైఫల్యాలు, ధరల వంటి ప్రజల దైనందిన సమస్యల ముందు బిజెపి విభజన వాద కుట్రలు పని చేయలేదు. స్థానిక నందిని సహకార పాల డెయిరీని గుజరాత్‌కు చెందిన అమూల్‌లో విలీనం చేస్తామన్న బిజెపి కార్పొరేట్ జాతీయవాద ఎత్తుగడలను కర్ణాటక ప్రజలు ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టారు. డబుల్ ఇంజన్ ప్రచారాన్ని తిరస్కరించారు.

బిజెపిని ఓడించి కన్నడిగులు నిర్ణయాత్మక తీర్పు చెప్పారు. కేంద్ర అధికారాన్ని అడ్డంపెట్టుకొని అంగ, అర్థ బలాలతో, విద్వేష రాజకీయాలతో గెలవాలన్న బిజెపి ఎత్తులను ఓటర్లు తుత్తునియలు చేశారు. దక్షిణ భారతంలో అధికారాన్ని విస్తరించాలని కలలు కంటున్న బిజెపి ఈ ఎన్నికల్లో ఉన్న ఒక్క కర్ణాటక నుంచి ఔట్ అయింది. కర్ణాటక తీర్పు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణల ప్రజల ఆకాంక్ష. బహుళత్వానికి ప్రతీక. ఈ ఏడాది చివరిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఎన్నికలున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటే ఆంధ్రప్రదేశ్ సహా మరో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి. బిజెపిని ఓడించేందుకు ఎక్కడికక్కడ లౌకిక, ప్రజాస్వామిక శక్తుల ఐక్యతపై కర్ణాటక తీర్పు విశ్వాసం పెంచుతుంది. జనాకర్షకునిగా బిజెపి చెప్పుకునే మోడీ, అపర వ్యూహకర్త అమిత్‌షా ఇద్దరూ కాలికి బలపం కట్టుకొని తిరిగినా కర్ణాటకలో బిజెపిని గట్టెక్కించలేక చతికిలపడ్డారు. వారేమీ అజేయులు కాదు. గట్టి ప్రత్యామ్నాయం ఉన్న చోట బిజెపి 'అపర చాణక్యం' చెల్లదని కర్ణాటక నిరూపించింది.

# మళ్లీ మీరే రావాలి బాబు

## – విశాఖలో టిడిపి అధినేత చంద్రబాబుకు ఘన స్వాగతం



గోపాలపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు పీ.గణబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విశాఖ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ నాయకులు, టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు, వివిధ సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతి ఇచ్చి తమ ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా గజామాల తో సత్కరించటం జరిగింది.చంద్రబాబు నాయుడు కాన్వాయ్ చుట్ట అభిమానులు నాయకులు కార్యకర్తలు కోలాహలంగా చిందులు వేస్తూ మళ్ళీ మీరే రావాలి సర్ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నా మీద మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు, ఇదే స్పూర్తితో మీ నాయకుడు గణబాబు మీద చూపించి ఆకాండవిజయం తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు,మౌర్య సింహ, టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్ , గల్లా చిన్న , శరగడం రాజశేఖర్ మరియు టీడీపీ నాయకులు పొలిమేర సీతారాం, సందవరపు సోములు, నక్క లక్ష్మణరావు, తోట రత్నం, లాలం లావణ్య , మజ్జి సోమేశ్, కొరడా శ్రీను, దాడి రమేష్ నాయుడు, సత్తిరాజు , నరవ పైడి రాజు, ఆనంద్, జోజి, బొడ్డేటి విజయ్, బాబీ, ప్రతాప్, దీపక్ పవర్, ఆర్ ఆర్ రాజు , అజయ్,, మాత శ్రీను, యలమంచిలి ప్రసాద్, కేకే రావు, మళ్ళా అప్పారావు, ప్రసాద్, తులసిరామ్, మూర్తి పట్నాయక్, నరవ అనూష , ఆనంద్ , అల్లం రమేష్ , కనకకుమార్ , కొల్లి అప్పారావు , శ్రీకుమార్ , జయశంకర్ , ఉమా , గవ్వ భాస్కర్ , మురళి కృష్ణ , పట్నాల అరుణ్ , రాము , ఈశ్వర రావు , అలజంగి శ్రీను , బొత్స శ్రీను , సింహాద్రి , రవి , గౌరీష్‌లి మొదలగున్న టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా నాయకులు పాల్గొన్నారు.



విశాఖలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ను మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలోమర్యాద పూర్వకంగా కలుసుకున్నా రాష్ట్ర తెలుగు యువత వర్గమేజింగ్ సెక్రటరీ కార్తీక్ కుట్టా.

## కవి సమయం

### సృష్టి రహస్యం

జననం మరణమైనా
శాశ్వతం అశాశ్వతమైనా
కొటీశ్వరుడు భిక్షకుడైనా
చక్రం తిప్పే నాయకుడు
పదవిచ్యుతుడై ఒంటరివాడైనా
పండుబీజమైనా
ఆకులు రాలి చెట్లకు ఎరువైనా
బిందువు వానైనా

స్త్రీ పురుష సమాగమం
బీజోత్పత్తికి అంకురమైనా
కోయిల మధుర గానమాలపించినా
అంతా సృష్టిలో అంతర్భాగమే
సృష్టికి ఎదురీదక
ఫలితాలను సంతృప్తుడై
ఆస్వాదించడమే కర్తవ్యం

కవిత రచన :
సి. ప్రతాప్

# పంచాంగం

మాసం : వైశాఖం, చతుర్ధశి రా. 9.09
అశ్వని ఉ. 6.58 వ.సా. 4.41ల 6.18

గురువారం
18-05-2023

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. C **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

# వాతావరణ ప్రభావం విశాఖపై అధికం



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె నోవోటెల్ లో వాతావరణం మార్పుపై జరిగిన వర్క్ షాపులో జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని, ముఖ్యంగా విశాఖతీర ప్రాంతముతో పాటు పారిశ్రామిక నగరం అవడంవలన వాతావరణంలో మార్పులు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖ నగరాన్ని ట్రాన్స్ఫర్మేషన్ క్లైమేట్ యాక్షన్ ప్రాజెక్టు (T-CAP)కు ఎంపిక చేయబడిందని అందుకు యూనైటెడ్ నేషనల్ యూనివర్సిటీ (UNU), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్(NIUA), ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇన్స్టిట్యూట్(TERI)లకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖపట్నం నగరం కాకముందు మత్స్యకారులు అధికంగా ఉండే గ్రామమని, కాలక్రమేణా పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిందని, 680 చదరపు అడుగుల కిలోమీటర్ల భూభాగం, 2 మిలియన్ల జనాభా, 8 జోన్ లు, 98 వార్డులుగా విభజించబడిందని, అంతేకాకుండా భారతదేశంలో 100 స్మార్ట్ నగరాలలో విశాఖ నగరం ఒకటని తెలిపారు. విశాఖ నగరానికి తుఫాన్ ప్రభావం అధికంగా ఉంటుందని, 2014లో "హుద్-హుద్" తుఫాన్, 2021లో "గులాబ్" లాంటి తుపానులను ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. విశాఖ నగరం వాతావరణానికి అనుగుణంగా మార్పు చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అందుకు పలు సంస్థలు కృషి చేయాలని ముఖ్యంగా వర్షపు నీరు మిలో ఇంకే విధంగా చూడాలని, ఇంకుడు గుంతలు, చెట్లు పెంపకం, ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, పారిశ్రామిక సంస్థలు వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టినట్లయితే కొంత వరకు కాలుష్య నియంత్రణ చేయవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని విపత్తుల నుండి ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. విశాఖ నగరంలో వాతావరణం మార్పు కొరకు అనేక ప్రాజెక్టులు చేస్తున్నారని అందులో భాగంగా సోలార్ ఎనర్జీ, ఎల్ఈడి స్ట్రీట్ లైట్, విద్యుత్ వాహనాలు, నీటి ప్రాజెక్టులు మొదలైనవి వినియోగం ద్వారా గాలిలో కార్బన్డయాక్సైడ్ ను తగ్గించుకోగలిగామని తెలిపారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరానికి విశాలమైన తీర ప్రాంతం ఉందని అందువలన అధికంగా తుపానుల ప్రభావం ఉంటుందని, తుపానులు సంభవించేటప్పుడు ముందస్తు చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని, అంతేకాకుండా తుఫాన్ల ప్రభావం విశాఖ నగరంపై అధికంగా పడకుండా చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే జలం, వాయు కాలుష్యాన్ని తగ్గించుకోవడం వలన కొంతవరకు సత్ఫలితాలను సాధించవచ్చని అన్నారు. విశాఖ నగరాన్ని ట్రాన్స్ఫర్మేషన్ క్లైమేట్ యాక్షన్ ప్రాజెక్టు(T-CAP)కు ఎంపిక చేయబడిందని అందుకు యూనైటెడ్ నేషనల్ యూనివర్సిటీ(UNU), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్(NIUA), ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇన్స్టిట్యూట్(TERI)లకు కృతజ్ఞతలు తెలిపారు.

# వెంటనే డ్రైనేజ్ నిర్మించండి ఆయా గ్రామ ప్రజలు ఆవేదన





అరకులోయ (విజయభాను న్యూస్) మండలం లోని పద్మపురం పంచాయతీ యండప పల్లి వలస రెవిన్యూ గ్రామం నుండి భీముడు వలస. శిరల మామిడి వలస. రణ జిల్లెడ. దుమ్మగూడ, పింపలగూడ .బొండం గూడా. వెళ్లే ప్రధాన రహదారి దాని పక్కనే సచివాలయం ఉంది .ఏపీ ఆర్ కాలేజ్ .ఏపీ ఆర్ స్కూల్. కస్తూరిబా గాంధీ పాఠశాల మరియు కళాశాల లున్నాయి . కస్తూరిబా గాంధీ స్కూల్ నుంచి వచ్చే వ్యర్థపు నీరు రోడ్డు పైకి వస్తుంది దాని పక్కనే ఎండపల్లి వలస గ్రామాలకు మంచినీరు అందించే బోర్వెల్ కూడా అక్కడే ఉంది. పైన చెప్పిన గ్రామాలు మరియు పాఠశాల కళాశాల వెళ్లే ప్రతి పాదచరులు రాకపోకలు సాగించే వాహన దారులు కూడా ఇదే మార్గంలో వెళ్లాలి ఎన్నిసార్లు చెప్పిన సరే పంచాయితీ సిబ్బందికి పట్టించుకోవడం లేదు పక్కనే ఉన్న డ్రైనేజీ ని మూసేసి రోడ్డుపైకి ఆ మురికి నీరుని మళ్ళీ ఇస్తా ఉన్నారు. అదే రహదారణ పోయే గ్రామస్తులు దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు వెంటనే ఆ ప్రాంతంలో డ్రైనేజ్ నిర్మించి ఆ రోడ్డు మీద పోయే వ్యర్థపు నీరుని దారి మళ్లించాలని కోరుచున్నారు.

# తగరపువలస కూడలి లో బస్టాండ్ కూడా లేకపోవడం చాలా బాధాకరం

## టీడీపీ విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) భీమిలీ నియోజకవర్గంలోనే ముఖ్య కూడలి తగరపువలస జంక్షన్ లో ప్రతిరోజూ వేలాదిమంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తూ వుంటారు. ప్రధాన వాణిజ్య కేంద్రం కావడం వల్ల చుట్టుపక్కల గ్రామాల నుండి ఎంతోమంది ఇక్కడికి వస్తుంటారు. కానీ ప్రయాణికులు నిలుచోవడానికి ఈ కూడలి లో ఒక్క బస్టాండ్ కూడా లేకపోవడం చాలా బాధాకరం. బస్సులు ఏఏ ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు వస్తాయో, వెళ్తాయో నిర్దిష్ట సమయాలు తెలియజేసే బోర్డులు లేవు, బస్సు వచ్చేంతవరకు వేచి ఉండడానికి అవసరమైన బస్సు షెల్టర్లు గానీ, బెంచీలు గానీ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మండుటెండలోనైనా, భారీ వర్షం లోనైనా ప్రయాణికులు రోడ్లపై నిల్చొని అవస్థలు పడుతున్న ప్రయాణికుల ఆవేదన తెలుసుకొని ప్రజలకు సదుపాయాలు కల్పించలేని నాయకత్వం ఎందుకు అని విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ అన్నారు.గడచిన 18 సంవత్సరముల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామన్న మాట – నీటిమూట అయిపోతుంది. కాంప్లెక్స్ మాట దేవుడెరుగు కనీసం బస్సు వచ్చేంతవరకు వేచి ఉండడానికి అవసరమైన టువంటి షెల్టర్లు నిర్మించాలని ప్రజల తరఫున విన్నవించు కున్నారు రాష్ట్రంలో చాలా కార్పొరేషన్ల పరిధిలో ప్రయాణికులం, పాదచారులు సేద తీరడానికి, నిల్చోడానికి ఎండ దెబ్బ తగలకుండా గ్రీన్ షెల్టర్లు నిర్మాణం చేస్తూ ఉంటే జీ వి ఎం సీ లో ఫస్ట్ వార్డు లో కనీసం నిల్చొనేందుకు షెల్టర్లు సదుపాయం కల్పిద్దామని నాయకులకు ఆలోచన రాకపోవడం శోచనీయం.

ప్రతిరోజు ఈ జంక్షన్ నుండి ప్రయాణం చేసే వృద్ధులు, వికలాంగులు, పిల్లలు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు పడుతున్న ఇబ్బందులను ఒక్కసారి చూసిన ఏ ఒక్కరికైనా మనసు చలించక మానదు.

ఇప్పటికైనా నాయకులు ప్రజల ఇబ్బందులు, ఆవేదనను అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన తగరపువలస కూడలిలో బస్ షెల్టర్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.

# ఆకస్మిక పర్యటనగా వచ్చిన జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్‌కి అనంతగిరి మండల సమస్యలపై

## వినతి పత్రం ఇచ్చిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు



**అనంతగిరి, విజయభాను న్యూస్ :** అనంతగిరి మండలంలో ఆకస్మిక పర్యటనగా వచ్చిన జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్‌కి అనంతగిరి మండల సమస్యలపై మండలంలో బీటి రోడ్లు,ఫార్మేషన్ జి.ఎస్.బి రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు.

ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ సుమీత్ కుమార్ గారు స్పందిస్తూ

జడ్పిటిసి దీసరి గంగరాజు తో మాట్లాడుతూ

బీటి రోడ్లు (తారు) మంజూరు చేయాలని కోరిన జడ్పిటిసి

1)అనంతగిరి నుండి పాతకోట మీదుగా రేగం,నందిగుమ్మి నుండి లంగుపర్తి పంచాయతీ పెదబయలు వరకు,

2)అనంతగిరి పంచాయతీ లక్ష్మీపురం జంక్షన్ నుండి రాజుపాక వరకు,

3)బొర్ర గేటువలస నుండి కోనాపురం కరాయిగుడ,మీదుగా లోతేరు రోడ్డు జంక్షన్ వరకు,

4)పినకోట పంచాయతీ బల్లగరు నుండి జీనబాడు పంచాయతీ దాయార్తి వరకు

5)కొండిభ పంచాయతీ సింగర్భ జంక్షన్ నుండి సాద వరకు, సాద జంక్షన్ నుండి కప్పటివలస,బల్యగుడ వరకు

6)వాలసి పంచాయతీ కుంభూర్తి,చిడివలస మీదుగా కివర్ల పంచాయితీ బొంగిజ వరకు

మండలంలో ఫార్మేషన్ జి.ఎస్.బి రోడ్లు మంజూరు చేయలని కలెక్టర్ గారికి కోరడంతో ఆర్టికల్ (275) లో పెట్టి రోడ్లు మంజూరు చేస్తానని కలెక్టర్ గారు స్పందిస్తూ భరోసా ఇచ్చారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి సోమెల.నాగులు,గిరిజన సంఘం మండల కార్యదర్శి జన్ని.సుబ్బారావు వంతల.బుద్రయ్య,ఉన్నారు.

# కబడ్డీ క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించాలి

## – బీజేపి నేత కేఎన్ఆర్



గాజువాక (విజయభాను న్యూస్): పెదగంట్యాడ సీతానగరం గ్రామ దేవత దుర్గమాంబ పండుగ సందర్భంగ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను గ్రామ కమిటీ ఆద్వర్యంలో జరుగుతున్నాయి. బుధవారం జరిగిన పోటీలకు ముఖ్యఅతిదిగా పాల్గొన్న బీజేపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, నిర్వాహకులు మొల్లి చిన్న క్రీడాకారులను పరిచయం చేసారు అనంతరం గంగవరం సీతానగరం టీం లకు ఆల్ ది బెస్టు చెప్పి కేఎన్ఆర్ ప్రారంబించారు. హోరాహోరీగా సెమీ ఫైనల్స్ జరిగాయి. గురువారం ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో

నాయకులు పల్లా రమణ,డాన్స్ మాస్టర్ వెంకట్,పులిచెర్ల రాజేశ్వరి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో సమస్యలు ఉంటే చెప్పండి

## మూడు గ్రామాల సరిహద్దు మూలరాయిని పరిశీలించిన కలెక్టర్



యండపల్లి జల్లూరు బి కే.పల్లి సరిహద్దు మూలరాయిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : భవన నిర్మాణాలు వేగవంతం చేయండి.... సమస్యలు ఉంటే చెప్పండి... అంగన్వాడీలపై దృష్టి సారించండి....రిసర్వేపై అనుమానాలు ఉంటే తెలపండి... సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా, లేదా, వెల్నెస్ క్లినిక్ ఏ విధంగా పనిచేస్తున్నాయి, నాడు – నేడు పనులు ఎంతవరకు వచ్చాయి, గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా.... అంటూ జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి నర్సీపట్నం డివిజన్లోని కోటవురట్ల మండలం బాపిరాజు కొత్తపల్లి, ఎండపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ముందుగా జల్లూరు బ్రిడ్జి వద్ద ఎండపల్లి, జల్లూరు, బాపిరాజు కొత్తపల్లి గ్రామాల రెవెన్యూ సరిహద్దులను నిర్ధారించే సరిహద్దు రాయిని పరిశీలన చేశారు. అనంతరం బాపిరాజు కొత్తపల్లిలో రైతులతో మాట్లాడారు. సచివాలయ సిబ్బందిని క్షుణ్ణంగా వివరాలడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీ చిన్నారులతో ముచ్చటించారు. గ్రామానికి డ్రైను అత్యవసరంగా కావాలని సర్పంచ్ లింగం నాయుడు, ఎంపీటీసీ పెట్ల రాంబాబు కోరారు. నిర్మాణంలో ఉన్న ఆర్ బి కే, సచివాలయం, వెల్నెస్ క్లినిక్ లను త్వరగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను శాశ్వత భవనాల్లోకి మార్చాలని సూచించారు. అనంతరం ఎండపల్లిలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలన చేశారు. అక్కడ డ్రైను కావాలని కళ్లెంపూడి కుటుంబీకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన సర్పంచ్ పావని కి,ఆర్ డబ్ల్యూ యస్ జేఈ కి సూచిం చారు.అనంతరం వెల్నెస్ క్లినిక్ కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో ప్రైవేటు లేఅవుటుపై సర్వే చేస్తానని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.ఆయన వెంట ఆర్డీవో హెచ్ వి జయరామ్,డీ ఎల్ డీ ఓ యమ్ ఉదయశ్రీ, తహశీల్దార్ జానకమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



జగనన్న కాలనీలో నిర్మాణంలో ఇంటి వద్ద మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయండి

## భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్ఛార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక టి డీ పి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల18 19 తారీకులు విశాఖ పర్యటన విజయవంతం చేయటానికి భీమిలి నియోజకవర్గానికి జాతీయ అధ్యక్షులు వారి పర్యటన కోసం..

18 19 తారీకులకు భీమిలి నియోజకవర్గం పర్యవేక్షకులు గా నియమితులైన నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించి కార్యచరణ రూపకల్పన చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డి ఎ ఎన్ రాజు విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ( శ్రీను) నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి బోర బంగారు రెడ్డి పతివాడ రాంబాబు నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు ఎరబాల అనిల్ ప్రసాద్ పాసి త్రినాథ్ కుమార్ కోరాడ రమణ కారి అప్పారావు గొట్టిపిల్లి ఎంపీటీసీ దొంతల కనకరాజు మీసాల శ్రీను కాసరాపు ఎల్లాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ బాధితులకు కిట్లు పంపిణీ చేసిన రెడ్ క్రాస్



రాజాం (విజయభాను న్యూస్) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ, పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో సీతం పేట సామాజిక ఆసుపత్రి వద్ద బుధవారం క్షయ బాధితులకు కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ క్షయ నివారణ కార్యక్రమం లో భాగంగా ప్రధానమంత్రి టీబి ముక్తా భారత్ అభియాన్ ద్వారా క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికార కిట్లను పంపిణీ చేసినట్లు రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు వెల్లడించారు. పెద్దపేట ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో సమకూర్చిన ఆహారపు కిట్లను పలువురు పెద్దలు చేతులు మీదుగా అందించారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతు రోగులు కోలుకోవడానికి పోషక ఆహార కిట్లు అందిస్తున్నామని, టీబి నుండి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని విషయాలను తెలియజేయడమైనదని వివరింఆరు. రెడ్ క్రాస్ మన్యం జిల్లా చైర్మన్ డాక్టర్ ఎం.శ్రీరాములు మాట్లాడుతూ పౌష్టికాహార కిట్లు ఆరు నెలలు వరకు అందజేస్తామని అన్నారు. సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి బాధితులకు నాణ్యమైన మందులు అందించబడుతున్నాయని వాటిని సక్రమంగా వాడి సాధారణ జీవితంలోకి అడుగు పెట్టాలని అన్నారు. మన్యం జిల్లా క్షయ, ఎయిడ్స్, టిబి నివారణ జిల్లా అధికారి డాక్టర్ ఏ. శ్యామ్ కుమార్ మాట్లాడుతూ మన్యం జిల్లాలో 600 మంది బాధితులు ఉన్నారని వీరందరికీ దఫాలుగా దాతలు సహకారంతో పౌష్టికాహారం అందజేయటానికి ప్రణాళిక చేస్తామన్నారు. ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఎం రవీంద్రనాథ్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి సంస్థ గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేస్తుందని, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ పార్వతి, రెడ్ క్రాస్ వాలంటీర్స్ బి.చిన్మయిరావ్, పి చైతన్య కుమార్, కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర జలాశయాలు ఈ ప్రభుత్వానికి పట్టవా?



భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజుకు బెల్లం చూపిస్తున్న రైతు, చిత్రంలో జిల్లా అధ్యక్షురాలు పావని, నాయకుడు రామారావు

**బొబ్బిలి, విజయభాను న్యూస్ :** పోలవరానికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని నిందలు వేయడమే పనిగా అధికార పార్టీ పెట్టుకుందని.. ఉత్తరాంధ్రలోని జలాశయాల పనులు ఎందుకు పూర్తి చేయలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రశ్నిం చారు. బొబ్బిలిలో నియోజకవర్గ నాయకుడు మరిశర్ల రామారావు అధ్యక్షతన జరిగిన ప్రజా ఛార్జిషీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే కేంద్రం పోలవరానికి రూ.65 వేల కోట్లు ఇచ్చిందని, పనులు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఉత్తరాంధ్రలోని జనపనార, చక్కెర పరిశ్రమలు మూతపడి ఉపాధి అవకాశాలు లేకుండా పోయా యన్నారు. మట్టి నుంచి ఇసుక వరకు అన్నింటినీ వైకాపా నేతలు దోచుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి మరిశర్ల రామారావు ఛార్జిషీట్‌లో ప్రజల నుంచి సేకరించిన వినతులను వీర్రాజుకు అందజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని, మన్యం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి మనోజ్‌కుమార్, సీనియర్ నాయకులు పూడి జగదీష్, నాగభూషణరావు, రాష్ట్ర కార్యదర్శి తీగల హరినాథ్ పాల్గొన్నారు.

**ఆవేదన.. వినతులు :** లచ్చయ్యపేట చక్కెర కర్మాగారం మూతపడడంతో 400 మంది రోడ్డున పడ్డామని, పీఎఫ్ అందలేదని కార్మికులు.. వీర్రాజుకు వినతి అందించారు. జనపనార పరిశ్రమ కార్మికులు కూడా తమ సమస్యలు విన్నవించారు. 15 నెలలుగా వేతనాలు లేవని హరిత రాయబారులు ఆయనకు వివరించారు.

సేంద్రియ ఎరువుతో పండించే చెరకుతో తయారు చేసిన బెల్లం, ధాన్యం కొనుగోలు చేస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు హామీ ఇవ్వడంతో ఉత్పత్తి చేశామని, కొనుగోలుకు ముందుకు రావడం లేదని బొబ్బిలి, బాడంగి మండలాల రైతులు వీర్రాజు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన సంబంధిత ఉన్నతాధికారి విజయ్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## డిపిఆర్ మత్స్యకారులకు ఏమాత్రం ఆమోద యోగ్యం కాదు



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి 152 కోట్లతో చేస్తున్న అభివృద్ధి కొరకు రూపొందించిన డిపిఆర్ మత్యకారుల కుఏమాత్రం ఆమోద యోగ్యం కాదని, డిపిఆర్ ను మార్చాలని, ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న వేలం షెడ్డును ఉన్నచోటనే అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని, వేలం షెడ్డు 2 పేరుతో మరోచోట వేలం షర్టును అభివృద్ధి చేయడం తమకుఏ మాత్రం ఆమోద యీగ్యం కాదని, మత్స్యకార ఐక్యవేదిక నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లోమత్స్యకార ఐక్యవేదిక క'న్వీనర్ చీకటి రమేష్, గంగా గౌరీ భవాని ఫిషింగ్ హార్బర్ చేపల వె'లం పాటల సంఘం అధ్యక్షుడు మూగీ రాజు, మత్స్యకార సంఘం నాయకుడు కె. చంద్రశేఖర్, వైశాఖి ఫిష్ ట్రేడర్స్ అధ్యక్షుడు గుంటు ఆనంద్, కార్యదర్శి వాసుపల్లి దాసు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు కర్రి చంద్రశేఖర్, మీడియాతో మాట్లాడుతూ రూ.152 కోట్లతో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి చేయడం హర్షనీయమన్నారు. సమావేశంలో మట్టా రాజు, కె. పోలమ్మ, జి.కొండమ్మ, ఎస్." సత్యవతి,డి. అన్నపూర్ణ, కె.నూకమ్మ పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా సభకు తరలివెళ్లిన పరవాడ టిడిపి శ్రేణులు



**పరవాడ, విజయభాను న్యూస్ :** పెందుర్తి నియోజకవర్గం లో నిర్వహించబడుతున్న ఇదేం కర్మ రాష్ట్రానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సభకు మండల కేంద్రమైన పరవాడ గ్రామం నుంచి బయల్దేరిన పరవాడ తెదేపా నాయకులు, కార్యకర్తలు ముందుగా పలువురు జెండా ఊపి బస్సును ప్రారంభించారు.

## అనంతగిరిలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమాం అకస్మిక పర్యటన

## సమస్యలను కలెక్టర్‌కి తెలిపిన ఎంపీపీ శెట్టి నీలవేణి



**అనంతగిరి, విజయభాను న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ లిసుమిత్ కుమార్ అనంతగిరి మండల కేంద్రంలో బుధవారం పర్యటించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. %ూష్ట్రఛ% లో అమలవుతున్న వైద్య తీరును పరిశీలించారు. ఆప్తమాలసిస్ట్ లక్ష్మి విధులకు సక్రమంగా హాజరు కావడంలేదని గుర్తించి ఆమెను సరెండర్ చేశారు. అనంతరం టూరిజం ఆధీనంలో ఉన్న పాత రెస్టారెంట్ భవనాన్ని ఆవరణను పరిశీలించారు. రెవెన్యూ కు చెందిన స్థలంలో ఆర్ అండ్ బి అతిథిగృహం ఉండేదని ఆర్ అండ్ బి నుంచి ఏపీ టీడీసీకి లీజు ప్రాతిపదికన అప్పగించినట్లు డిప్యూటీ తహసిల్దార్ లిలత్సాపాత్రుడులి జిల్లా కలెక్టర్ కు వివరించారు. దానిపై పూర్తి వివరాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ ఆదేశించారు. అనంతగిరి పర్యటన వచ్చిన జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను వివరించారు ఎంపీపీ శ్రీమతి లిశెట్టి నీలవేణిలి పీహెచ్సీలలో ప్రతినెల గర్భిణీలకు వైద్య పరీక్షలు చేపడుతున్న సమయంలో భోజన వసతి కల్పించాలని కోరారు. అయితే అందుకు నిధులు కేటాయించలేదని విషయాన్ని గమనించి గర్భిణీలు ఆసుపత్రికి వచ్చే సమయంలో ముందస్తుగా భోజనాన్ని తీసుకొని వచ్చే విధంగా ఉండాలని సూచించారు. మండలంలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల సమాచారం తమకు తెలియజేయడం లేదని ఎంపీపీ లిశెట్టి నీలవేణిలి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అందుకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వ శాఖల మానిటరింగ్ చేసే అధికారం మీకు ఉందని తదనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆమెకు సూచించారు. త్వరలోనే జరుగుతున్న పనుల వివరాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

మండలంలోని డెక్కాపూరం బోనూరు, శంకుపర్తి వంటి రహదారుల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీపీ నీలవేణి, జెడ్పిటిసి దిసరి గంగరాజులు జిల్లా కలెక్టర్ ను కోరారు.

టోల్ గేట్ పై అపోహలు వద్దు

జాతీయ రహదారి 516 నిర్మాణంలో భాగంగా కాశీ పట్టణంలో టోల్గేట్ నిర్మాణం జరుగుతుందని స్థానిక వాహనాలకు టోల్డ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎంపీపీ లినీలవేణిలి జిల్లా కలెక్టర్ను కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ స్థానిక ఉద్యోగులు, గిరిజనులు ,ఆర్టీసీ బస్సులకు టోల్ నుంచి మినహాయింపు ఉంటుందని స్థానిక వాహనాలకు ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జాతీయ రహదారిలో ప్రయాణించే భారీ వాహనాలకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మాత్రమే టోల్ వసూలు చేయడం జరుగుతుందని తద్వారా వచ్చిన ఆదాయాన్ని జిల్లా పరిధిలోని అన్ని మండలాలలో అభివృద్ధి పనులకు కేటాయిస్తామని ఆయన వివరించారు. ఇటీవల పంచాయతీ కార్యదర్శుల డిప్టేషన్ కొనసాగుతాయని వారికి మండలంలో అదనపు బాధ్యతలను అప్పగించేందుకు మండల పరిషత్ లో నిర్ణయం తీసుకోవచ్చునని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాంబాయి, ఆర్ఐ నల్లన్న ,లక్ష్మీకాంత్ ,డాక్టర్ జ్ఞానేశ్వరి కో ఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద తప్పిన ప్రమాదం



**గన్నవరం, విజయభాను న్యూస్ :** కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రమాదం తప్పింది. కాకినాడ నుంచి విజయవాడ వైపు వస్తున్న ఆర్టీసీ ఏసీ బస్సులో మంటలు వచ్చాయి. విమానాశ్రయం వద్ద ప్రయాణికులు దిగేందుకు బస్సును నిలిపారు. ఆ సమయంలో పొగతో కూడిన చిన్నపాటి మంటను డ్రైవర్ గమనించారు. ఆయన సూచనతో బస్సులోని ప్రయాణికులు వెంటనే కిందికి దిగి పరుగులు పెట్టారు. ఈలోపు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## మంచినీరు సౌకర్యం కల్పించాలి గిరిజన సంఘం డిమాండ్



**అరకులోయ, విజయ భాను న్యూస్ :** నియోజకవర్గం లోని డుంబ్రి గుడ మండలం గుంటసీమ పంచా యతీసరియవలస గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంచినీరు సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం ఆందో ళన నిర్వహించరు. ఈ సంద ర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు. టి.సూర్య నారాయణ మాట్లాడుతూ మూడుసంవ త్సరాల క్రితం సరియవలసగ్రామంలో సుమారు15లక్ష రూపాయలతో జాతీయ గ్రామీణ త్రా గునీటి పథకం.సౌరవిద్యుత్ ఆదారిత పంపుసోలార్ ప్యానల్ మరియుపారిశుద్ధ్య మంత్రిత్వశాఖసహాయం తో నిర్మించినసౌరవిద్యుత్ సోలార్ పంపుమరమ్మతులు గురౌవడంతోనీరు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీరు కోసం కిలోమీటరుదూరం లో పోలాం సమీపంలో నిర్మించిన కుండి ల్లో నిల్వ ఉన్నకలుషితమైన బురద నీరు వాడుతున్నారు. ఎండలు తీవ్ర త వలన కలుషితమైన్ననీరు కూడా ఇంకిపోయె పరిస్థితి నెలకొంది. సంబంధితఅధికారులు స్పందించి వెంటనే మరమ్మతులకు గురైనసౌరవిద్యుత్ సోలార్ పంపుమిషన్ బాగుచేసి సరియవలసగ్రామంలో మంచినీరు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో. గిరిజన సంఘం నాయకులుపాంగి. తిలక్.కొర్ర. రామానాయుడు.గోల్లోరి. ధాన్యాలు. పాంగి. హరి శ్చంద్ర. కీల్లో.కర్రిబు డ్డి. పాం గి.ప్రమీలగోల్లోరి. ముక్త.కొర్ర.లక్ష్మీ. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఎఓఐ మహాసభను జయప్రదం చేయండి



**అనకాపల్లి, విజయభాను న్యూస్ :** ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనున్న ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ అఫ్ ఇండియా 6వ అఖిల భారత మహా సభలను జయప్రదం చేయాలని అనకాపల్లి బ్రాంచ్ ఏఓఐ అధ్యక్షులు పెంటకోట సైదునాయుడు పిలుపునిచ్చారు. స్థానిక జీవిత బీమా కార్యాలయం ఎదుట మహాసభకు సంబంధించిన గోడ పత్రికను యూనియన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గొర్లె శంకరావు, బ్రాంచ్ సెక్రటరీ, ట్రెజరర్ కరణం మాణిక్యం రావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఐపీఓ పేరుతో బీమా సంస్థను ప్రైవేటుపరం చేసే కుట్ర చేస్తుందన్నారు. దీని వల్ల సంస్థతోపాటు ఏజెంట్ల భవిష్యత్తు ఆందో ళనకరంగా మారిందన్నారు. రైతు ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఏజెంట్స్ వ్యవస్థని, యల్ఐసిని పరిరక్షించుకోడానికి, భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు మహాసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 22న విశాఖపట్నంలో భారీస్థాయిలో యల్ఐసి ఏజెంట్స్, ఉద్యోగులు, పాలసీదారులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ మహాసభలో కేరళ మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఐజాక్, యల్ఐసి ఏఓఐ అఖిల భారత అధ్యక్షులు బాసుదేవ్ ఆచార్య, మాజీ ఎంపీ డాక్టర్ ఏ సంపత్ తదితరులు పాల్గొంటారని, ప్రతినిధుల సభను సీఐటీయూ జాతీయ కార్యదర్శి కేఎన్ ఉమేష్ ప్రారంభం చేస్తారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జీవిత బీమా ఏజెంట్స్ ఎన్ అప్పారావు, పీలా శ్రీనివాసరావు, రొంగలి వెంకట్రావు, ఐతా రాము, కన్నారావు,అల్లవరపు రామకష్ణ, కొణతాల నూక అప్పారావు, ముమ్మన అప్పారావు, నరాలశెట్టి బాబురావు, సత్యారావు, చింత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన అవసరం: ఎస్పీ



**శ్రీకాకుళం, విజయభాను న్యూస్ :** విద్యార్థి దశలోనే చట్టాలపై యువత అవగాహన పెంచుకోవాల్సిన అవసరమని ఎంతైనా ఉందని ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. జిల్లా కేంద్రంలోని అరసవల్లిలో 'జాగృతి - యువత కోసం' అనే కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని 15 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారికి వివిధ చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలపై సిబ్బంది 5 రోజుల పాటు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు వర్చువల్ విధానంలో మాట్లాడారు. జిల్లా పోలీసుశాఖ చేపట్టిన కార్య క్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం...

కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వర రావు, జిల్లా ఉపాధి అధికారి శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.

## రవాణా వాహనాలపై పెంచిన ట్యాక్స్ ను ఉపసంహరించుకోవాలి



**కాకినాడ, విజయభాను న్యూస్ :** రవాణా వాహనాలపై క్వార్టర్లీ ట్యాక్స్ భారీగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని సిఐటియు ట్రాన్స్పోర్ట్ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, ట్రాన్స్ పోర్ట్ కన్వీనర్ కె సత్తిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ రంగం కోవిడ్ సమయంలో అనేక ఇబ్బందులు పడి ఇప్పుడిప్పుడే కోలుకుంటుందన్నారు. ఇప్పటికే ఫైనాన్సు చెల్లించలేక, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి, స్పేర్ పార్ట్ల ధరలు పెరిగి, రోడ్లు సక్రమంగా లేక ట్రాన్స్ పోర్ట్ రంగం చాలా ఇబ్బందులు పడుతుందన్నారు. ప్రక్క రాష్ట్రాల్లో వందల రూపాయలుగా ఉన్న గ్రీన్ ట్యాక్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది రూపాయలు వసూలు చేయడం చాలా దారుణమన్నారు. రవాణా వాహనాలపై రోడ్ ట్యాక్స్ 25 నుండి 30 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు ట్రాన్స్ పోర్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వీరబాబు, సత్తిబాబులు కోరారు.

## నంది అవార్డ్స్ కు ఆంధ్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకోవాలి

**– మురళీ మోహన్**



రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ సహాయ సహకారంతో 'తెలంగాణ ఫిలిం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్' ఆధ్వర్యంలో 13 మంది జ్యూరీ సభ్యుల సమక్షంలో టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ సౌత్ ఇండియా 2023 వేడుకలు ఆగస్టు 12 న దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే 13 మంది జ్యూరీ సభ్యులను సెలెక్ట్ చేసుకొన్న సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బి. గోపాల్, మురళీ మోహన్, సుమన్, శివాజీ రాజా, రేలంగి నరసింహారావు, రోజా రమణి, జర్నలిస్ట్ ప్రభ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొని ఆగస్టు 12 న దుబాయ్‌లోజరిగే టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ విజయవంతం కావా లని అన్నారు. ఈ సంద ర్భంగా మురళి మోహన్ మాట్లాడుతూ.. నంది అవార్డు అనేది ప్రతిష్టాత్మకమైన అవార్డు. గత కొన్నేళ్లుగా ఆగిపోయిన నంది అవార్డ్స్ ని మళ్లీ ప్రతాని రామకృష్ణ రెండు ప్రభుత్వాల సహకారంతో చేయడం చాలా సంతోషం. నన్ను చైర్మన్ ఉండమన్నారు కానీ నేను జ్యూరీ మెంబర్ గా ఉంటూ సపోర్ట్ చేస్తాను. తెలంగాణ ప్రభుత్వం సహకారం తీసుకున్నట్టే ఆంధ్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకోవాలని ఆన్నారు. టియఫ్ సీసీ చేర్మెన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. 2021, 22 సంవ త్సరంలో విడుదలైన చిత్రాల వాళ్లు టీఎఫ్‌సీసీ వెబ్ సైట్ లో అప్లయ్ చేసుకోవచ్చు. కాబట్టి చివరి తేదీ జూన్ 15.ప్రముఖులతో ఏర్పాటు అయిన కమిటీ మెంబర్స్ చిత్రాలను చూసి అర్హులు అనుకున్న వారికి అవార్డ్స్ ప్రకటిస్తాం. తెలంగాణ ప్రభుత్వం నుండి నంది అవార్డ్స్ కు సంబందించిన లెటర్ పై మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారు సంతకం చేసి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం కూడా స్పాన్సర్ కూడా చేస్తా మన్నారు.అలాగే ఆంధ్ర ప్రభుత్వాన్ని కూడా ఆడగపోతున్నాం. త్వరలో వారి సహకారం కూడా తీసుకోబోతున్నాము.ఆగస్టు 12న ఈ అవార్డ్స్ దుబాయ్ ప్రిన్స్ చేతుల మీదుగా నంది అవార్డులు ఇవ్వనున్నాం. ఈ నంది అవార్డ్స్ కు గెస్ట్ లుగా టూరిజం మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్, సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇండస్ట్రియల్ చైర్మన్ బాల మల్లు, యఫ్. డి. సి. చైర్మన్ అనిల్ కుర్మాచలం,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ ఏపీ నుండి సినిమాటోగ్రఫీ మినిస్టర్ గోపాలకృష్ణ, హౌసింగ్ మినిస్టర్ జోగి రమేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,అలాగే కేరళ సి. యం ను కూడా ఆహ్వానించడం. జరిగింది. కర్ణాటక ఏం ఎల్ ఏ మధు బంగారప్ప, కన్నడ, తమిళ్, మలయాళం నుండి నలుగురు, నలుగురు హీరోలు వస్తుండగా తెలుగు నుండి చాలా మంది హీరోలు వస్తున్నారు.తెలుగు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ తదితరులు గెస్ట్ గా వస్తున్నారు. వీరందరి సహకారంతోనే గత 6 సంవత్సరాల తర్వాత మొదటిసారి టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ సౌత్ ఇండియా 2023 వేడుకలు చేయ బోతున్నాము.దీనికి జ్యూరి మెంబర్స్ అందరూ పూర్తి సహకారం అందించడం జరిగింది.

## జ్యోతిక బిజీ బిజీ..



తమిళం, మలయాళంతో పాటు హిందీ సినిమాలు కూడా వరుసగా చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం జ్యోతిక ఒక హిందీ సినిమా చేస్తున్నారు. అజయ్ దేవగన్, మాధవన్‌లతో ఆమె స్క్రీన్ స్పేస్ పంచుకుంటున్నారని తెలుస్తోంది. వికాస్ బెహల్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ముంబై, ముస్సోరి, లండన్‌లో ఉంటుంది అని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాలో అజయ్ దేవగన్ నటించటంతో పాటు, నిర్మాణంలో కూడా భాగస్వామ్యమయ్యారని సమాచారం.

## ఆ లెటర్ ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నాను..



ఉ'ప్పెన' సినిమాతో తెలుగు ఇండిస్టీకి పరిచయమైన కృతిశెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విశేషాలు, సినిమా సంగతులను ముచ్చటించారు. 'ఇంట్లోవాళ్లు నన్ను ముద్దుగా 'బుంగి' అని పిలుస్తుంటారు. 'బంగార్రాజు'లో నేను పోషించిన పాత్రంటే మా నాన్నకు ఎంతో ఇష్టం. శివకార్తికేయన్, రామ్‌చరణ్ అంటే ఇష్టం. ఆలియా భట్ నాకు స్ఫూర్తి. ఆమె స్టోరీ సెలెక్షన్ బాగా నచ్చుతుంది. ఆరో తరగతిలో ఉన్నప్పుడే యాడ్స్‌లో నటించే అవకాశం వచ్చింది. చదువుకుంటూనే ప్రకటనలు చేసేదాన్ని. అప్పుడే హృతిక్‌రోషన్ 'సూపర్ 30'లో నటించే అవకాశం వచ్చింది. సోషల్ మీడియాలో నా ఫొటోలను చూసి, ఆడిషన్ చేసి 'ఉప్పెన'లో ఎంపిక చేశారు. మా అమ్మ ఫ్యాషన్ డిజైనర్. షూటింగ్స్‌కు నాతో పాటు వస్తుంటుంది. ఇద్దరం కలిసే కథలు వింటుంటాం. పార్టీలు నాకు అస్సలు నచ్చవు. షూటింగ్ మధ్యలో బ్రేక్ దొరికితే.. అమ్మ, నేను ముంబైలో వాలిపోతాం. 'జయం'లోని 'రాను రానంటూనే సిన్నదో' పాట నేను స్కూల్‌లో ఉన్నప్పుడు మొదటిసారి విన్నా. చాలా బాగా నచ్చింది. ఆ పాట రీమిక్స్‌లో స్టెప్పులు వేసే అవకాశం రావడం ఆనందంగా అనిపించింది. యాక్షన్ పాత్రలో నటించాలనేది నా కల. అందుకే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నా. 'ఉప్పెన' చూసి చిరంజీవి నాకొక గిఫ్ట్, లెటర్ పంపించారు. ఆ లెటర్‌లో 'యూ ఆర్ ఏ బోర్న్ స్టార్' అని రాసుంది. అది చూసి నేను కాస్త భావోద్వేగానికి గురయ్యాను. ఆ లెటర్‌ను ఫ్రేమ్ కట్టించి ఇంట్లో పెట్టుకున్నా.' అని వివరించారు.

## 'ది కేరళ స్టోరీ' విషయంలో నా నమ్మకమే నిజమైంది

**– అదా శర్మ**





**'ది కేరళ స్టోరీ' విజయంపై అదా శర మాట్లాడింది. ఈ స్థాయిలో ప్రేక్షకాదరణ లభిస్తుందని అనుకోలేదని తెలిపింది.**

'ది కేరళ స్టోరీ' వివాదాస్పద సినిమాగా విడుదలై రూ.కోట్లు వసూళ్లు చేస్తోంది. గతంలో ఈ చిత్రంపై నిషేధం విధించిన రాష్ట్రాల్లో కొన్ని చోట్ల తాజాగా ప్రదర్శనకు అనుమతులు లభించాయి. రోజు రోజుకూ ప్రేక్షకాదరణ పెరుగుతుండడంతో చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. ఇక ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించిన అదా శర్మ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి మాట్లాడింది. ఊహించని స్థాయిలో విజయాన్ని అందించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. కోట్ల మంది ఈ చిత్రాన్ని చూశారని ఆనందం వ్యక్తం చేసింది. "నాకు ఈ కలెక్షన్స్ లెక్కల గురించి తెలియదు. కానీ, ఒక నటిగా ఈ సినిమా నటించినంతసేపు ప్రజలు చూడాలన్న ఆశతోనే చేశాను. ప్రేక్షకులకు ఇందులోని భావోద్వేగ సన్నివేశాలు కచ్చితంగా హత్తుకుంటాయని నమ్మకంగా ఉన్నాను. నా నమ్మకమే నిజమైంది ఈ సినిమాలోని తల్లీ కూతుళ్ల మధ్య ఉండే ఎమోషన్‌కు అందరూ కనెక్ట్ అయ్యారు. స్క్రిప్ట్ వినగానే నాకు తెలియకుండానే కన్నీరు వచ్చేసింది. అందుకే వెంటనే ఓకే చేశాను. కానీ, ఈ స్థాయిలో విజయాన్ని అయితే నేను ఊహించలేదు" అని అదా శర్మ ఆనందం వ్యక్తం చేసింది. ఇక ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసే విషయమై ఆమె మాట్లాడుతూ.. "మేము 'ది కేరళ స్టోరీ' (%ఉప్తవ ఖవతీఖ్రీఖ కొశీతీఎ%) సినిమా చిత్రీకరణ సమయంలో దీన్ని విదేశాల్లో రిలీజ్ చేయాలని అనుకోలేదు. కానీ, మే 5న ఇక్కడ విడుదలయ్యాక ఎన్నో దేశాల పంపిణీదారులు మాకు ఫోన్ చేశారు. డెన్మార్క్, స్వీడన్, ఐర్లాండ్.. ఇలా చాలా దేశాల వాళ్లు ఫోన్ చేయడంతో ఈ సినిమాను గ్లోబల్ స్థాయిలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం.

## పంటి నొప్పి వేధిస్తోంది.. కారణమదేనా?



నా వయసు 35 సంవత్సరాలు. గత వారం రోజులుగా పంటి నొప్పి వేధిస్తోంది. రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకుంటాను. అలాగే ప్రతిరోజూ ఉదయం ఉప్పు నీటితో పుక్కిలిస్తాను. అయినా కూడా పంటి నొప్పి రావడానికి కారణాలు ఏమై ఉంటాయి? దీన్నుంచి ఉపశమనం పొందాలంటే ఎలాంటి చికిత్స తీసుకోవాలి? దయచేసి సలహా ఇవ్వగలరు. – ఓ సోదరి

జ. మీరు రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకుంటున్నానని అంటున్నారు. అలాగే రోజూ ఉప్పు నీటితో పుక్కిలిస్తాననీ చెబుతున్నారు. ఇది చాలా మంచి పద్ధతి. అయినా పంటి నొప్పి వచ్చిందని అంటున్నారు. సాధారణంగా పళ్లల్లో పుచ్చులు ఏర్పడినప్పుడు పంటి నొప్పి వస్తుంటుంది. అయితే ఆ పుచ్చు ఎనామిల్ పొర దాటి.. డెంటిన్‌లోకి వ్యాప్తి చెందినప్పుడు పంటిలో కాస్త సున్నితత్వం ఏర్పడుతుంది. ఒకవేళ అదే పుచ్చు పంటి నరానికి తాకినప్పుడు నొప్పి వస్తుంది. మీకు పంటి నొప్పి ఉందంటున్నారు.. కాబట్టి అది పుచ్చు మూలంగా వచ్చి ఉండచ్చు. ఇలాంటప్పుడు రూట్ కెనాల్ పద్ధతి ద్వారా దెబ్బతిన్న నరాలను పూర్తిగా తీసేస్తారు. వాటి ప్రదేశంలో కృత్రిమ మెటీరియల్‌తో ఫిల్లింగ్ చేస్తారు. ఆ తర్వాత కృత్రిమ పంటి తొడుగును అమర్చి పంటిని తొలగించకుండా రక్షిస్తారు.

మీరు చెప్పిన మంచి అలవాట్లు ఏవైతే ఉన్నాయో.. వాటిని కొనసాగించే ప్రయత్నం చేయండి. వీటికి తోడు డెంటల్ ఫ్లాసింగ్ కూడా చేసుకోవడం మంచిది. ఈ క్రమంలో టూత్‌పిక్ ద్వారా దంతాల మధ్య ఇరుక్కుపోయిన ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవచ్చు. ఫలితంగా దంతాల మధ్య పుచ్చులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. అయితే మీకు వచ్చిన నొప్పి గురించి కచ్చితంగా నిర్ధరించుకోవాలంటే ఒకసారి దంత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది. వారు పరీక్షించి మీ సమస్యకు తగిన చికిత్స అందిస్తారు.

## మండే వేసవిలో.. చల్లచల్లగా..!



శరీరంలో పేరుకున్న మలినాలను తొలగించుకుంటే ఎన్నో ప్రయోజనాలుంటాయి. బరువు అదుపులో ఉంటుంది.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ముఖం కొత్త నిగారింపుని సంతరించుకుంటుంది. ఇందుకు కొన్ని రకాల పానీయాలు ఎంతగానో తోడ్పడతాయి. ఈ క్రమంలో ప్రత్యేకించి మండే వేసవిలో ఇటు చల్లదనాన్ని, అటు అదనపు పోషకాలనీ అందించే పానీయాలు.. మీ కోసం..

**బత్తాయిం అల్లంం దాల్చిన చెక్క**

బత్తాయిని సన్నటి చక్రాల్లా తరిగి చల్లటి నీళ్లల్లో వేయాలి. దానిలో అల్లం ముక్క, అయిదారు పుదీనా ఆకులు, దాల్చిన చెక్క వేసి నాననివ్వాలి. బత్తాయి నుంచి విటమిన్- సి తగినంతగా లభిస్తుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. జింక్, క్యాల్షియం.. ఖనిజాలు అల్లంలో తగినంతగా లభిస్తాయి. దాల్చినచెక్కలోని పోషకాలు రక్త సరఫరాని మెరుగుపరుస్తాయి. ఈ పానీయం తాగితే ఆరోగ్యంతో పాటు చర్మం మెరుస్తుంది.



**కీరదోస పుదీనా నిమ్మ**

గాజు సీసాలో చల్లటి నీళ్లు పోసి... కీరదోసని పలుచటి చక్రాల్లా తరిగి వేయాలి. పుదీనా ఆకులు, సన్నగా తరిగిన రెండు నిమ్మకాయ స్లైసులు వేసి నాలుగైదు గంటలు నాననివ్వాలి. ఈ పానీయం శరీరాన్ని చల్లబరిచి సాంత్వననిస్తుంది.

**పుచ్చకాయం కొబ్బరి నీళ్లుం తులసి**

కప్పు పుచ్చకాయ ముక్కల్లో కొన్ని కొబ్బరినీళ్లు పోసి గ్రైండ్ చేసుకోవాలి. దీంట్లో కాసిన్ని తులసి ఆకులు వేసుకుని తాగితే చాలు. పుచ్చకాయలోని లైకోపిన్ శరీరంలోని వ్యర్థాలను బయటకు నెట్టేస్తుంది. కొబ్బరి నీళ్ల నుంచి పొటాషియం, మెగ్నీషియం, క్యాల్షియం తగినంతగా లభిస్తాయి. దీన్ని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి అందుతుంది.

## మెంతుల నీటితో షుగర్ కంట్రోల్



మెంతులలో అనేక ఔషధగుణాలు ఉంటాయి. మెంతి గింజల్లో శరీరానికి కావాల్సిన పోషకాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తాయి. మధుమేహంతో బాధపడేవారు రోజూ మెంతుల నీటిని తాగితే చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టండి. విత్తనాలను జల్లెడ పట్టి, మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నీటిని తాగితే మంచింది.

## ఉసిరి రసం ఆరోగ్యానికి ఎంతో మేలు



ఉసిరికాయలో ఖనిజాలు విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అయితే ఉసిరి రసాన్ని తీసుకోవడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చని నిపుణుల అంచనా. ఉసిరి రసంలో విటమిన్ సి చాలా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు-దగ్గు కలిగించే బ్యాక్టీరియా నుంచి కూడా మనల్ని ఉసిరి రసం రక్షిస్తుంది. ఉసిరి రసం తీసుకుంటే దీనిలో ఉండే కెరోటిన్ వల్ల కంటి చూపు మెరుగవుతుంది. అలాగే జుట్టును బలంగా చేస్తుంది. ఇది చర్మాన్ని కూడా చాలా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఉసిరి రసాన్ని పరగడుపున తాగడం వల్ల నీరసం తగ్గి చాలా ఎనర్జిటిక్‌గా ఉంటారు.



## ముంజలతో.. మజా మజా!



మండే ఎండల్లో ముంజలు తింటే ఆ మజాయే వేరు. నీటితో తొణికిసలాడుతూ... దాహం తీరుస్తూ... రుచిని అందిస్తూ... అబ్బో చెప్పడానికి మాటల్లేవు... వేసవిలో మాత్రమే లభ్యమయ్యే ఈ ఐస్ యాపిల్‌తో రకరకాల వంటకాలూ చేసేయొచ్చు.

మండే ఎండల్లో ముంజలు తింటే ఆ మజాయే వేరు. నీటితో తొణికిసలాడుతూ... దాహం తీరుస్తూ... రుచిని అందిస్తూ... అబ్బో చెప్పడానికి మాటల్లేవు... వేసవిలో మాత్రమే లభ్యమయ్యే ఈ ఐస్ యాపిల్‌తో రకరకాల వంటకాలూ చేసేయొచ్చు. అవేంటో చూద్దామా మరి.



**మిల్క్‌షేక్** తయారీ : సబ్జా గింజలను అరగంట నీళ్లలో నానబెట్టాలి. ముంజలను కూడా చల్లని నీళ్లలో కాసేపు ఉంచి, శుభ్రంగా పొట్టు తీసి మిక్సీలో వేసుకోవాలి. దీంట్లో కాచి, చల్లార్చిన పాలను పోసి, చక్కెర, యాలకుల పొడి వేసి మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెద్ద గిన్నెలో పోసి కాసేపు ఫ్రిజ్‌లో పెట్టాలి. కాసేపటి తర్వాత గ్లాసుల్లో పోసి, సబ్జా గింజలు వేసి కలపాలి. అలాగే డ్రైఫ్రూట్స్ తరుగుతో గార్నిష్ చేసుకుని చల్లచల్లగా తాగితే చాలా రుచిగా ఉంటుంది.

## కాల్షియం పుష్కలంగా లభించే రాగి ఖర్జూర జావ.... రోజూ తాగాల్సిందే...



వేసవిలో రాగి జావ అందరూ సాధారణంగా తాగుతారు. అయితే, రాగి జావకు ఖర్జురాన్ని కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన కాల్షియం అందుతుంది. పిల్లలు, పెద్దలు, అందరూ తాగాల్సిన పానీయం ఇది. వేసవిలో కాఫీ, టీలకు బదులు రాగి ఖర్జూర జావ ను తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. మరి ఈ రెసిపీ ని ఎలా తయారు చేస్తారో తెలుసుకుందామా...

**కావలసిన పదార్థాలు: రాగి పిండి – ఒక కప్పు, యాలకుల పొడి – 1 స్పూన్, పాలు – అరలీటరు, ఖర్జూరం – 4 లేదా 5, బాదం, జీడిపప్పు – కొద్దిగా.**

తయారీవిధానం: ముందుగా ఒక గిన్నెలో ఒక చిన్న గ్లాసు పాలు పోసుకొని బాగా వేడి చెయ్యాలి. ఖర్జూరాన్ని గింజలు తీసేసి కాగుతున్న పాలలో వెయ్యాలి. పాలు ఇగిరిపోయి, ఖర్జూరం మెత్తగా అయ్యేంత వరకు మరిగించాలి. అలా ఐన తర్వాత మిక్సీ జార్లోకి ఈ మిశ్రమాన్ని తీసుకుని కొంచెం పలుకుగా గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఒక చిన్న గిన్నె తీసుకుని అందులో ఒక కప్పు రాగిపిండిని తీసుకుని కొంచెం నీటిని పోసి మెత్తగా, ఉండలు లేకుండా కలుపుకోవాలి. ఇప్పుడొక మందపాటి గిన్నెను స్టవ్ మీద పెట్టుకుని ఒక పావులీటరు నీటిని తీసుకుని బాగా వేడిచెయ్యాలి. నీళ్లు మరుగుతున్న క్రమంలో ఇందాక కలిపి పెట్టుకున్న రాగిపిండిని అందులో వేసుకోవాలి. ఈ క్రమంలో నీళ్లను గరిటెతో తిప్పుతూ రాగిపిండిని కలుపుకుంటే, ఉండలు కట్టకుండా ఉంటుంది.

ఇప్పుడు సిమ్ లో పెట్టుకుని, ఇందాక గ్రైండ్ చేసి పెట్టుకున్న ఖర్జూరం పేస్టును, మిగిలిన పాలు, కొద్దిగా యాలకుల పొడి వేసి 5 నిముషాలు ఉడికించుకోవాలి.

మీకు అందుబాటులో ఉంటే ఖర్జూరం, అంజూరా ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకుని ఇందులో వేసుకుంటే, చాలా రుచిగా ఉంటుంది, పైగా ఆరోగ్యం కూడానూ.

# యుపిఎస్సి పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## – జిల్లాలో హాజరుకానున్న 10,865 మంది అభ్యర్థులు. – జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్.



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఈ నెల 28 వ తేదీన జిల్లాలో జరగబోవు యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు గావించాలని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం యుపిఎస్సి పరీక్ష నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులుతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జరగనున్న యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్షకు విశాఖ జిల్లాలో మొత్తం 29 సెంటర్ల నందు 10,865 మంది అభ్యర్థులు హాజరు అవుతారని తెలిపారు. రెండు జోన్లలో జరుగుతున్న పరీక్షలకు భీమిలి, విశాఖపట్నం ఆర్డీఓలు జోనల్ అధికారులుగా ఉంటారన్నారు. ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష జరుగు ఒక గంట ముందుగా మాత్రమే పరీక్షా కేంద్రం తెరవ పడుతుందని , అనంతరం పరీక్ష ప్రారంభమగు 10 నిమిషాలకు ముందు వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశ అనుమతి ఉంటుందని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, డిజిటల్ పరికరాలు వంటివి అనుమతించ బడవన్నారు. ప్రతి ఒక్కరిని విధిగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. వెన్యూ సూపర్వైజర్లు పరిక్ష నిర్వహించు 3రోజుల ముందు అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి ప్రతీ ఒక్క పరీక్ష హాలులో గోడ గడియారంలో అమర్చాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అధనంగా 2 రూములు సిద్ధం చేసి ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకొనేలా సరిపోయే ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచినీరు

సదుపాయం ఏర్పాటు చేయాలని జీవియంసి అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, బాస్కర్ రెడ్డి, కలక్టరేట్ పరిపాలనాధికారి ఈశ్వరరావు, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ,పోలీస్ , రెవిన్యూ, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ విమానాశ్రయంలో టిడిపి అధినేత చంద్రబాబుకు ఘన స్వాగతం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 'రాష్ట్రానికి ఇదేమి కర్మ' కార్యక్రమంలో పాల్గొనడానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హైదరాబాదు నుండి విమానంలో విశాఖనగరానికి చేరుకున్నారు, విమానాశ్రయానికి చేరుకున్న నారా చంద్రబాబునాయుడు కు మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యుడు గంటా శ్రీనివాసరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఎం శ్రీ భరత్, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, శాసనసభ్యులు పి గణబాబు, ఎమ్మెల్సీలు దువ్వారప రామారావు, వేపాడ చిరంజీవి రావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, బుద్ధా నాగ జగదీశ్వరరావు తదితరులు ఘన స్వాగతం పలికారు.



# రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయం

## –జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున

విశాఖపట్నం : రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని, నిష్ఫలంగా, లాభాపేక్ష లేకుండా ప్రజలకు సహాయ సహకారాలు అందజేస్తున్న సంస్థ అని , దీని ద్వారా ఆపదలో ఉన్న అనేక మందికి తోడ్పాటునిచ్చిల్ల ఆదుకొంటుందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ప్రసంశించారు. బుధవారం ఉదయం మహారాణిపేట రెడ్ క్రాస్ భవనంలో ఉన్న సమావేశ మందిరంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం వేడుకల్లో భాగంగా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి రెడ్ క్రాస్ సంస్థ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున అధ్యక్షత వహించారు. ముందుగా రెడ్ క్రాస్ సంస్థ స్థాపకులు హెన్రీ డునాన్ట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ స్వచ్ఛంగా ముందుకు వచ్చి ప్రజలకు ఉచిత వైద్య సేవలు, రక్తదానం చేసి ఎంతగానో ఆదుకొంటుందన్నారు. గత మూడు సంవత్సరాలలో రెడ్ క్రాస్ సొసైటి వారు అందించిన సేవలను, ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో నిర్వహించిన ప్రత్యేక బహుళ ప్రయోజన ఆరోగ్య శిబిరాలను గవర్నర్ అభినందించారని , ఇందుకు గాను గవర్నర్ చేతులమీదుగా విశాఖ జిల్లా తరపున అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్త మార్పిడి చేసి మందులతో పాటు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నారని తెలిపారు. పేదలకు అవసరమైన సేవలను గుర్తించి వారికి మరింత చేరువయ్యేందుకు సామాజిక కార్యక్రమాలు చేయాలని సూచించారు.

# వార్డులో చెత్తపోగు నిల్వలు లేకుండా చూడాలి

## – జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : వార్డులో చెత్తపోగు నిల్వలు లేకుండా యుద్ధ ప్రాతిపదికన డంపింగ్ యార్డుకు తరలించాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ పరిధిలోని హెచ్ బి కోలనీ, పి & టి కోలనీ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో డంపర్ బిన్లు చుట్టూ వ్యర్థాలు పేరుకు పోతున్నాయని వాటిని వెంటనే తొలగించాలని, డంపర్ బిన్ల చుట్టూ చెత్త వేయకుండా చూడాలని, డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతున్నప్పుడు బిన్లలోకి చెత్త ఏ విధంగా వస్తుందని ఆరా తీసారు. పారిశుధ్య కార్యక్రమంలో పుష్ కార్ట్ లో చెత్తను నేరుగా చెత్త తరలించే వాహనానికి అందించేలా చూడాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలో శానిటరీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వార్డులో వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. పిన్ పాయింట్ వారీగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసుకొని రోడ్లు, కాలువలు శుభ్రపరచాలన్నారు. మయూరి కళ్యాణ మండపం ప్రక్క వీధిలో చెత్త ఎక్కువగా వుందని, దానిని వెంటనే పారిశుధ్య కార్మీకులచే ఎత్తించి యార్డుకు తరలించలన్నారు. అనంతరం అక్కయ్యపాలెం నుండి దొండపర్తి రోడ్డు, ప్రధాన రహదారి అయినందున ఉదయం 6 గంటల నుండే కార్మీకులచే రోడ్లను శుభ్రం చేయించాలన్నారు. తదుపరి బీచ్ రోడ్డులోని సాగర్ నగర్ ఋషికొండ వరకు పర్యటించి జంక్షన్ల అభివృద్ధి, సుందరీకరణ పనులను ఏ విధంగా చేస్తే బాగుంటాది అని పరిశీలించారు. సాగర్ నగర్ మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తీ చేసి ప్రజలకు అందుబాటులోనికి తేవాలన్నారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ కె వి ఎన్ రవి, కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున.




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు . ఎండల తీవ్రత నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం ఉదయం కలెక్టర్ తనను కలిసిన పత్రికా విలేఖరులతో మాట్లాడారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువవుతుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జీవీఎంసీ ఆధ్వర్యంలో 124 చోట్ల చలి వేంద్రాలు ఏర్పాటు చేసి , మంచినీరు , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు . అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ పరిధిలో చలివేంద్రం, విశాఖ డైరీ ఆధ్వర్యంలో మజ్జిగ అందజేస్తున్నట్లు తెలిపారు . రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సోమవారం స్పందన అర్జీదారులకు భోజన సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు . ఎండ తీవ్రత వల్ల ఏవిధమైన ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎండల ప్రభావం వల్ల కలిగే ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎక్కువ అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు వీలైనంత మేర పగటిపూట ఇంటివద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని కలెక్టర్ కోరారు. వృద్ధులు, వికలాంగులు, పిల్లలు ఉదయం 9:30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటి వద్దనే ఉండేటట్లు చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన మంచినీరు మజ్జిగ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు బయటకు వెళ్లే ముందు వడదెబ్బ తగలకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

# వై.ఎస్.ఆర్ మత్స్యకార భరోసా పెద్ద భూటకం

- వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా కాకుండా ఎమ్.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా అని పేరు పెట్టాలి
- వైకాపా ప్రభుత్వ పెద్దలు మత్స్యకార అభివృద్ధిపై జనసేన పార్టీతో ఓపెన్ డిబేట్ కి రావాలి
- విశాఖ ఫిషింగ్ హార్బర్ కబ్జాలకు గురవుతుంటే స్థానిక ఎమ్మెల్యే స్పందించడం లేదు
- జనసేనపార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస్




డాబాగార్డెన్స్ (విజయభాను న్యూస్) : బాపట్ల జిల్లా, నిజాంపట్నంలో నిర్వహించిన వైఎస్ఆర్ మత్స్యకార భరోస కార్యక్రమం ఒక పెద్ద బూటకమని జనసేనపార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస్ తెలియజేశారు. బుధవారం స్థానిక డాబా గార్డెన్స్ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మత్స్యకార భరోసా సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాన్ పై విమర్శలు మానుకొని మత్స్యకారులకోసం ఈ ప్రభుత్వం ఏమి చేసిందో తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారులపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా కాకుండా ఎమ్.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా పేరు పెట్టాలని ఆయన అన్నారు. ఎమ్.ఎస్.ఆర్. అంటే మల్లాడి సత్యలింగ నాయకర్ అని అర్థం. ఆయన మత్స్యకారుల అభివృద్ధికోసం, మత్స్యకారుల విద్యార్థుల కోసం ఎన్నో ఎకరాలు దానం చేశారని అలాంటి పేరున ఈ పథకాన్ని పెట్టడం సమంజసమని ఆయన తెలిపారు. 974 కి.మీ. దూర ప్రాంతమున్న లక్షలమంది మత్స్యకారులు నివసిస్తున్నారని వారికి కేవలం ఈ పథకంలో 500 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. నదులు, కొలనులు పై వ్యాపారం చేస్తున్న నకిలీ మత్స్యకారులకు, బినామీలకు 2700 కోట్లు ఈ పథకంలో కేటాయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఎలాంటి వారిని ప్రోత్సహించడాన్ని జనసేన పార్టీ నిరసన తెలియజేసింది. మత్స్యకారులకు ఈ ప్రభుత్వం చేసిందేమి లేదని మాటలకు, పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని ఆయన అన్నారు. రాష్ట్ర మత్స్యకార మంత్రి సిదిరి అప్పలరాజు తన సొంత నియోజకవర్గంలోని మత్స్యకార విద్యార్థి మువ్వల రాజేష్ అత్యంత దారుణంగా హత్య చేయబడిన వారి కుటుంబానికి 2 సంవత్సరాలు గడిచినా ఎటువంటి న్యాయం చేయలేదని ఆయన అన్నారు. ఇలాంటి ప్రభుత్వం ఉంటే ఏమిటి? ఊడితే ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిపై జనసేన పార్టీతో ఓపెన్ డెబిట్ రావలసినదిగా ఆయన సవాలు విసిరారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ కబ్జా అవుతుంటే స్థానిక ఎమ్.ఎల్.ఎ. వాసుపల్లి గణేష్ కుమార్ నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం చేపల బజార్లు, మత్స్యకార యూనివర్శిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హామీలన్ని గాలిలో కలిసిపోయాయి అన్నారు. ఈ ప్రభుత్వం 10 ఫిషింగ్ హార్బర్లు, 6 జట్టీలు నిర్మిస్తారని వాగ్దానం చేశారు. ఆ హామీ కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు రాగతి గణేష్, మొరబండ రమణబాబు, బమ్మిడి సాయి, గుంటు ఎర్రయ్య, కదిలి జయప్రకాష్, అంబటి హరీష్ మరియు జన సైనికులు పద్మనాభం అనిల్, గుడ్ల వెంకటేష్, జక్కా వాసుదేవరావు, పసుపులేటి కాలేశ్వరరావు, తోరాటి శ్రీనివాసరావు, తలగాన నంద కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది రికీ పాంటింగ్ స్థానంలో గంగూలీ బెటర్: ఇర్ఫాన్ పఠాన్

ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో దిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఆడిన 12 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలను మాత్రమే నమోదు చేసి పాయింట్ల పట్టికలో అడుగున కొనసాగుతోంది. ఇవాళ పంజాబ్‌తో తలపడేందుకు సిద్ధమైంది. ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన దిల్లీ.. పంజాబ్ అవకాశాలను మాత్రం ప్రభావితం చేయగలదు. కెప్టెన్ డేవిడ్ వార్నర్ పరుగులు సాధిస్తున్నప్పటికీ.. దూకుడుగా ఆడటంలో మాత్రం విఫలమయ్యాడు. సాల్ట్, మిచెల్ మార్ష్ కుదురుకున్నప్పటికీ ఆలస్యమైపోయింది. దీంతో కోచింగ్ సిబ్బందిపై విమర్శలు రేగాయి. సరైన జట్టును సన్నద్ధం చేయడంలో విఫలమైనట్లు వ్యాఖ్యలు వచ్చాయి. మెంటార్ సౌరభ్ గంగూలీ, ప్రధాన కోచ్ రికీ పాంటింగ్‌తో కూడిన సహాయక సిబ్బంది ఉన్నప్పటికీ ఫలితాలు మాత్రం దిల్లీకి అనుకున్న విధంగా రాలేదు. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ మాత్రం రికీ స్థానంలో వచ్చే ఏడాది కోచ్‌గా గంగూలీని నియమించాలని సూచించాడు. భారత క్రికెటర్ల సైకాలజీ బాగా తెలిసిన గంగూలీ అయితే కోచ్ పాత్రకు సరిగ్గా సరిపోతాడని ఇర్ఫాన్ అభిప్రాయపడ్డాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com